నేటి దినపత్రిక
# సూర్య

శుక్రవారం
10 నవంబర్
2023
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# లాం పంచాయతీ కార్యదర్శి
# లీలలు..!



హైదరాబాద్‌లో చనిపోయినట్లు ప్రైవేట్ ఆసుపత్రిలో ఇచ్చిన సర్టిఫికెట్



అక్రమాలు నిజమేనని నిర్ధారిస్తూ ఈఓ పీఆర్డీ సమర్పించిన నివేదిక



హైదరాబాద్‌లో మరణించిన వ్యక్తికి లాం లో డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన కార్యదర్శి




3 లో

- దళిత మహిళా వాలంటీర్ల పట్ల అసభ్య ప్రవర్తన, లైంగిక వేధింపులు
- హైదరాబాద్‌లో చనిపోయిన వ్యక్తికి లాం పంచాయతీలో డెత్ సర్టిఫికేట్
- అక్రమ లే అవుట్ యజమానుల నుండి ముడుపులు, ప్రభుత్వ ఆదాయానికి గండి
- విచారణలో అక్రమాలు వెలుగు చూసిన చర్యలు శూన్యం
- వెనిగళ్ల పంచాయతీలో అక్రమాల పై విచారణ జరుగుతుండగానే లాం గ్రామంలో పోస్టింగ్
- కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేసిన బాధితులకు ప్రతిస్పందన కరువు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అగ్రతాంబూలం ఇచ్చే దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళా వాలంటీర్లను ఓ పంచాయతీ కార్యదర్శి అసభ్య ప్రవర్తనతో లైంగికంగా వేధిస్తున్నాడు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చనిపోయిన వ్యక్తికి లాం గ్రామంలో చనిపోయినట్లు డెత్ సర్టిఫికేట్ జారీ చేశాడు. అక్రమ లే అవుట్ దారుల నుండి భారీగా వసూళ్ల కు తెర తీసిన వైనం. విచారణలో అక్రమాలు వెలుగు చూసిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కార్యదర్శి అక్రమాల పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితులకు న్యాయం జరగలేదు. గతంలో అనేక పర్యాయాలు ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురైన ఆ కార్యదర్శి తీరు మారలేదు.

గుంటూరు మేజర్ న్యూస్



## మారుతోన్న పల్నాడు
# భౌగోళిక స్వరూపం





- 70 ఏళ్ళ స్వప్నం సాకారం అవుతోన్న వేళ
- ఈ నెల 15న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి
- హర్షం వ్యక్తం చేస్తున్న పల్నాడు ప్రజలు

'సజ్జజొన్న కూళ్ళు..
సర్పంబును తేళ్ళు..
నాగులేటి నీళ్ళు నాపరాళ్ళు..








పల్నాటి భౌగోళిక స్వరూపాన్ని తన ఆశుకవితతో చిత్రిక పట్టిన శ్రీనాధుని ఆశు కవితకు ఇక కాలం చెల్లిందేమోన్న భావన వ్యక్తమవుతోంది. మారుతోన్న పల్నాడు భౌగోళిక స్వరూపం పచ్చని పైరుతో చిరుగాలులు తో చల్లదనాన్ని ఇచ్చే పల్నాడు ఇప్పుడు దర్శనమివ్వబోతోంది.నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో సజ్జన్నం పోయి వరి అన్నం వచ్చింది.బీడు భూముల కాస్తా వ్యవసాయ భూములగా మారాయి. వాణిజ్య పంటలు దర్శనమిచ్చాయి. అయినప్పటికీ ఎగువ పల్నాడులో ఇంకా నీరందని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో వరిగపూడిశెల ప్రాజెక్టు నిర్మాణంతో పల్నాడు రూపురేఖలే మారిపోతాయన్న భావనతో 70 ఏళుళ్‌గా ఎదురు చూస్తూనే ఉన్నారు. ఈనేపథ్యంలో 2019 ఎన్నఇకల్లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణఆరెడ్డి వాగ్దనం చేశారు.వరికెపూడి శెలను నిర్మించకపోతే ఎన్నఇకల్లో పోటీ కూడా చేయనని ప్రతిజ్ఞ చేశారు. అనుకున్న విధంగా ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వరెకెపూడిశెలకు శంఖు స్థాపన చేయడానికి వస్తున్నారు.దీంతో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు ప్రతినిధి

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు ప్రతినిధి

పల్నాడు రాజకీయం చైతన్యం మెండుగా ఉన్నప్పటికీ,అది కక్షలు.. కార్పణ్యాలకు నిలయంగా మారింది.ఆధిపత్య రాజకీయాలను తమ అమ్ములపొదిలో దాచుకున్న పల్నాటి నేతలు అభివృద్ధి ఆనవాళ్ళను మరిచారన్న వాదన ప్రజల్లో బలంగా ఉంది. ఒక వైపు ప్యాక్షన్ రక్కసి,మరో వైపు మావోయిజం తో రెండు దశాబ్దాల పాటు పల్నాడు విలవిలాడింది. అయితే కాలం మారింది.యువత రాజకీయ రంగ ప్రవేశం చేసింది. అభివృద్దే లక్ష్యంగా పనిచేసే నాయకత్వం రావటంతో దశాబ్ద కాలంగా పల్నాడులో అభివృద్ధి చాయలు కన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో యువ నాయకులలో ప్రథమంగా నిలచే నాయకుడు నర్సరావుపేట ఎంపి కృష్ణదేవరాయలుగా చెప్పవచ్చు. ఆయనతో పాటుగా పల్నాడు అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ కాగా,ఎంపిగా కృష్ణదేవరాయలు గెలిచిన దగ్గరనుంచి ఈ నాలుగేళ్ళలో ఆయన సాధించిన ప్రగతి నర్సరావుపేట పార్లమెంట్ ఆవిర్భావం నుంచి ఎంతో మంది పార్లమెంట్ సభ్యులుగా చేసినప్పటికీ కృష్ణదేవరాయలు చేసిన అభివృద్ధి వర్ణణాతీతమని పల్నాడు ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఎంపిగా మిగతా 3వ పేజీలో

## జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్మన్ కొత్త సుబ్బారావు



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్ర మాన్ని పట్టణ మున్సిపాలిటీలోని13 వ సచివాలయంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు చేతుల మీదుగా డిస్ప్లే బోర్డును ఆవిష్కరించి ప్రచార కార్యక్ర మాన్ని ప్రారంభించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఇన్ని సంక్షేమ పథకా లు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మేనిఫెస్టోలో తెలిపిన విధంగా 99% అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనేనని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, సచివాల యం ఇంచార్జ్ మరియు రాష్ట్ర బీసీ నాయకులు కుందుర్తి గురవాచారి,రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు మున్సిపాలిటీ జెసిఎస్ ఇంచార్జ్ డాక్టర్ జూలకంటి శ్రీనివాస రావు,కౌన్సిలర్ అన్నెం బంగారు రెడ్డి,పార్టీ కన్వీనర్లు సచివాలయం సిబ్బంది వాలం టీర్లు,నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4 వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: జనసేన ప్రజాబాట కార్యక్రమం ద్వారా 4 వ వార్డులో నివసిస్తున్న ప్రజలు పడుతున్న సమస్యలను,మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపిం చుకుంటామనిధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కటికం అంకారావు,జిల్లా సంయుక్త కార్యదర్శిదూదేకుల ఖాసీం సైదా,జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల సలీం,పసుమర్తి మణి, జానపాడు గ్రామ అధ్యక్షులు పసుపులేటి నరసింహారావు,మండల కార్యదర్శి కంభంపాటి ముక్కంటి,దీకొండ కిరణ్,వర్ల జెస్సి,వర్ల అభిరామ్,తాడువాయి రామకృష్ణ, నాగేశ్వర రావు, ధర్మతేజ,కొండ పాల్గొన్నారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం అందజేత



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పలు మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షల నిమిత్తం హాజరయ్యే గర్భిణీ స్త్రీలకు డీఎంహెచ్ఓ రవికుమార్ చేతుల మీదగా పౌష్టికాహారాన్ని అందజేశారు. పెదకూరపాడు మండల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 75 తాళ్లూరు (కూరపాడు మండలం)ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫణిదం (సత్తెనపల్లి మండలం) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మొగులూరు ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, మాగులూరి ఫౌండేషన్ సభ్యులు కుంచనపల్లి కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, నిమ్మగడ్డ ప్రసాద్, మాగులూరి కృష్ణారా వు గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### అమరావతిలో జరిగే సామాజిక సాధికార యాత్రను

## విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెద కూరపాడు నియోజకవ ర్గంలోని అమ రావతిలో ఈ నెల 10వ తేదీన సామా జిక సాధికార యాత్ర జరుగుతుందని పెదకూరపాడు శాసనస భ్యులు నం బూరు శంకరరావు తెలిపారు. సామాజిక సాధికార యాత్ర నేపథ్యం లో ఏర్పాట్లపై అచ్చంపేటలో మండల ముఖ్య నాయకులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. సామాజిక సాధికార యాత్రలో ఎంపీలు విజయ సాయిరెడ్డి , నందిగం సురేష్, మం త్రులు ఆదిమూలపు సురేష్ , తానేటి వనిత మేరుగ నాగార్జున, జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ , ఎమ్మె ల్సీలు చంద్ర గిరి ఏసురత్నం, కుంభా రవి పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 10వ తేదీ మధ్యా హ్నం 2 గంటలకు ధరణికోట జేబీ గార్డెన్స్ నుంచి బస్సు యాత్ర ప్రారంభ మవు తుందన్నారు. ముఖ్యనాయకులతో సమావేశం అనం తరం మధ్యా హ్నం 3.30 గంటలకు పాదయా త్రగా అమరావతి రథం సెంటర్‌కు సామాజిక సాధికారయా త్ర సాగుతు ందన్నారు. రథం సెంటర్ లో భారీ బహిరంగ సభ నిర్వహించ నున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తలపెట్టిన సామాజిక సాది కార బస్సు యాత్రను విజయ వంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

## విద్యార్థునులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యశించాలి: సివిల్ జడ్జి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: విద్యార్థునులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యశించాలి. అంతేకా కుండా చట్టం నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకొసం విద్యా పరమైన చట్టాలు, వీరికి సామాజిక పరంగా రక్షణ కొరకు అనేక చట్టాలు పటిష్టంగా అమలు పరుస్తున్నారని సీనియర్ సివిల్ జడ్జి, సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ డి నాగ వెంకటలక్ష్మి తెలిపారు. గురువారం జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా పట్టణం లోని కస్తూరిబా బాలికల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి నాగ వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడు తూ... ఈ రోజు న్యాయ సేవా దినోత్సవం జరుపుకోవటా నికి గల కారణాలు, వివిధ చట్టాలు గురించి వివరిం చారు. ఈ కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి, పాఠ శాల పరిసరాలను పరిశీలించారు. వంటశాలను, రికా ర్డులను, ఆహార పదార్థాలను పరిశీలించారు. .ప్రిన్సిపాల్ కి పలు సూచనలు చేశారు. పాఠశాల వెనుక మురుగు నీరు నిల్వ ఉండి దోమల బెడద, తీవ్ర దుర్గంధం గా ఉండటాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రభుత్వ న్యాయవాది షేక్ బాలి సైదా, సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, ప్యానల్ న్యాయవాది బి.ఎల్ .కోటేశ్వర రావు, ప్రిన్సిపల్ ప్రసన్న రాణి, పారా లీగల్ వాలంటీర్లు షేక్ ఖాజా,షేక్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ పై తెలుగు యువత ఆధ్వర్యంలో నిరసన



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్ పై గురువారం నిరసన కార్యక్రమం చేపట్టి నిర్వహించారు. మోసపూరిత నోటిఫికేషన్లతో, ఐదు నెలలలో సాధారణ ఎన్నికలు ఉన్న తరుణంలో నోటిఫికేషన్ ల పేరుతో నిరుద్యోగ యువతను ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మోసగిస్తున్నారని తెలుగు యువ త ఆరోపించింది. గత నాలుగు సంవత్సరాలలో ఖాళీలు భర్తీ చేయకుండా ప్రతి జనవరిలో నోటిఫికేషన్ ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసి, ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో నిరుద్యోగయువతను మోసం చేయటానికి మోసపూ రితమైన నోటిఫికేషన్లతో మభ్యపెడుతున్నాడని సత్తెనపల్లి తాలూకా సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవరావు యాదవ్, నియోజ కవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సదాశివరావు, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కార్తీక్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ వలి, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ అల్లా బక్షు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి జోరిగే శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు ముప్పాళ్ళ హనుమంతరావు, నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి రంజాన్ వలి, రాజుపాలెం మండల తెలుగు యువత అధ్యక్షులు కుర్ర మల్లికార్జునరావు, సత్తెనపల్లి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు ప్రకాష్ రావు, నకరికల్లు మండల తెలుగు యువత అధ్యక్షులు విశ్వేశ్వర రావు, సత్తెనపల్లి రూరల్ మండలం తెలుగు యువత అధ్యక్షులు వున్నం శ్రీనివాస రావు, నాయకులు గంగవరపు రామలక్ష్మణరావు, నల్లగోర్ల నరసింహారావు, ఓర్సు శ్రీనివాసరావు, అడక శ్రీనివా సరావు, బాబు సాహెబ్,. గణేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాసిరకం కందిపప్పు సరఫరాపై అధికారుల పరిశీలన



సత్తెనపల్లి,మేజర్‌న్యూస్: పట్టణంలోని కొన్ని అంగన్వాడి కేం ద్రాలలో నాసిరకం కందిపప్పు సరఫరా చేసినట్లు కొన్ని ప్రముఖ దినపత్రికల్లో వార్తలు రావడంతో జిల్లా మహిళా, శిశు సంక్షేమ,సాధికారత అధికారి బి.అరుణ, శిశు అభి వృద్ధి పథకపు అధికారిణి శ్రీలత, టి.సంతోష్ కుమారిలు గురువారం సివిల్ సప్లై డిపార్ట్మెంట్ నుండి సరఫరా చేసిన కందిపప్పు ప్యాకెట్ లను పరిశీలించారు.ఆగస్ట్ 2023 తయారు చేసిన మొత్తం 715 కిలోల కందిపప్పు సరఫరా చేయగా వాటిలో 196 కిలోల కందిపప్పు మాత్రమే నాసి రకంగా ఉన్నట్లు గుర్తించారు. పౌరసరఫరాల గోడౌన్ ఇంచార్జి నాగేశ్వరరావుని సంప్రదించగా నాసిరకం కంది పప్పుని రీప్లేస్ చేసి మరల నాణ్యామైన కందిపప్పుని సరఫ రా చేస్తామని చెప్పారని తెలిపారు. మిగిలిన కేంద్రాల్లో ఎక్కడైనా నాసిరకం కందిపప్పు సరఫరా జరగకుండా ప్యాకె ట్లు పరిశీలించి స్టాక్ తీసుకోవాల్సిందిగా అంగన్వాడీ కార్య కర్తలకు ఆమె సూచించారు. పత్రికలలో వచ్చిన వార్తలలో ఐసిడిఎస్ డిపార్ట్ మెంట్ లోపం లేదని స్పష్టం చేశారు.

## నేటి విద్యార్థులే భావి రచయితలు



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో సృజనా త్మకతను పెంపొందించడంద్వారానే భావి తరం రచయితలు రూపుదిద్దుకుంటారని పెద్దకూరపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి. రమణ అన్నారు. గురువారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో పెద్దకూరపాడు మండల స్థాయిలో పాఠశాల, కళశాల విద్యార్థులకు కథ చెప్పండి, కథ రాయండి పోటీలు జరిగాయి. జెడ్ పి హెచ్. పాఠశాలలో పోటీలను రమణ ప్రారంభించారు. గారపాడు, 75త్యాళ్ళూరు, పెదమక్కెన జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలవిద్యార్థులు, పెద్దకూరపాడు కాకతీయ, విజవిద్యావిహార్, సెంట్ ఆన్స్, 75త్యాళ్ళూరు శ్రీవివేకానంద విద్యాసంస్థల నుండి 60 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి అతిధులుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు పేరేచర్ల కోటేశ్వరరవు పాల్గొన్నారు. అరసం కార్యదర్శి కె. శరత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు, సహకరించిన విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులకు ధన్యవాదలు తెలిపారు. దాసరి వినోద్ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## దీపావళి మందుల అమ్మకానికి తప్పనిసరిగా అనుమతులు కావాలి: డీఎస్పీ మహేష్



నరసరావుపేట, మేజర్‌న్యూస్: నరసరావుపేట డివిజన్ పరిధిలోని నరసరావుపేట. చిలకలూరిపేట. విను కొండ దీపావళి మందుల అమ్మకానికి తప్పని సరిగా అనుమతి ఉండాలని అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి మందులను విక్రయి ంచేవారు తప్పనిసరిగా అనుమతి పొందాలని అను మతి పొందని వారిపై కఠినంగా శిక్షించడం జరుగు తుందని తెలిపారు. మందులు అమ్మే ప్రదేశంలో సేఫ్టీ పరికరాలు తప్పనిసరిగా ఉండాలని తెలియ జేశారు. ఎవరైనా మందులను అనుమతి లేకుండా విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందా రు.

## నేడే డయల్ యువర్ డీఎం కార్యక్రమం

సత్తెనపల్లిప్రతినిధి,మేజర్‌న్యూస్: ఆర్టీసీ ప్రయాణీకుల సమస్యల పరిష్కారానికి, సలహాలు, సూచనలు అం దించేందుకు ఈ నెల 10 న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సత్తెనపల్లి డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటల నుం చి 12.00 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు డిపో మేనే జర్ తెలిపారు. ప్రయాణీకుల సమస్యలు, మెరుగైన సేవలకు 9959225429 నెంబరును సంప్రదిం చాలన్నారు. అలానే కార్తీక మాసం సందర్భంగా పంచారామాలకు, శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**మాచర్లలో...**

నేడు డయల్ యువర్ మాచర్ల డియం కార్యక్రమం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని మాచర్ల డిపో మేనేజర్ ఆర్ పిచ్చయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ డిపో పరిధిలోని ప్రయాణికులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని, డిపోకి సంబంధించిన బస్ సర్వీస్ లపై తమ అభిప్రాయాలు సూచనలు సలహాలు 9959225432 కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.

## దళితులని మోసం చేసిన జగన్ రెడ్డి

**- మొహమ్మద్ నసీర్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇన్చార్జ్ మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 55వ డివిజన్ డొంక రోడ్ లోని ఇమ్మాన్యువల్ పేటలో ప్రతి ఇంటిని తిరుగుతూ ప్రతి ఒక్కరిని కలుసుతూ టిడిపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే పథకాల గురించి స్థానిక టిడిపి నాయకులతో కలిసి వివరించడం జరిగిందిఈ సందర్భంగా మోహమ్మద్ నసీర్ గారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ఉపాధి కలిపితే చంద్రబాబు గారని తెలుగు ప్రజలు ఖండాలు దాటివెళ్ళారంటే విదేశాల్లో తెలుగు ప్రజల ఖ్యాతిని చాటరంటే దానికి కారణం విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు గారేనని, దళితులకు మాయ మాటలు చెప్పిన జగన్ రెడ్డి దళితులను మోసం చేసాడని స్థానిక 55 డివిజన్ లో దళిత వాడాలలో పక్క ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తామని అలాగె తెలుగుదేశం పార్టీ వచ్చిన వెంటనే ఇచ్చే సూపర్ సిక్స్ పథకాలు,( మహా శక్తి ) సంవత్సరానికి ఉచితం గా 3 గ్యాస్ సిలెండర్లు, ప్రతి మహిళకి నెలకు 1500 %డ% ఇంట్లో ఉన్న ఎంత మంది చదువుకుంట అంతమందికి 150000, జిల్లాలో ఉచిత బస్ ప్రయాణం, బీసీల రక్షణ చట్టం, పూర్ టూ రిచ్, ప్రతి ఇంటికి మంచినీరు, రైతులకు సంవత్సరానికి 20000, యువగళం వంటి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా చేసి చూపుతామని తెలియజేశారు ప్రజలందరూ ఈ సైకో పాలన పోవాలని కోరుకుంటున్నారని ఈ కార్యక్రమంలో చిట్టిబాబు గారు,గంగులూరి నవీన్, గోళ్ళ ప్రభాకర్, సౌపాటి రత్నం, ముప్పవరపు భారతి, దయారత్నం,యఆనంద్,యఉప్పుటూరు వెంకటేష్ గుంటి నరసింహారవు, రాజారావు, గొట్టిపాటి బాబు, పొదిలి రమేష్,లక్ష్మి రాదా దేవి, చెట్టెం సింధు, మౌలాభి, బందెల నవీన్ కాలే దేవదాసు, కుక్కముడి సంతోష్, నరేష్, బండ్లమూడి గిరి తదితరులు పాల్గొన్నారు

## వైకాపా ప్రభుత్వ హామీలు అన్ని "ఒట్టి విస్తరాకు మంచి నీళ్ళే"

**రావిపాటి సాయి కృష్ణ విమర్శ**

**ఒట్టి విస్తరాకులు, ఖాళీ గ్లాసులతో నిరసన**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వం ఇచ్చిన, ఇస్తామని ప్రకటించిన నోటిఫికేషన్లు "ఒట్టి విస్తరాకు పరిచి మంచి నీళ్లు ఇచ్చి పొమ్మన్నట్లు ఉందని" చూపుతూ జాబ్ క్యాలెండర్ డిమాండ్ చేస్తూ గుంటూరు లోని జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసు వద్ద జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో కాళీ విస్తరాకులు మంచి నీళ్ల గ్లాసుల ఎదుట పెట్టుకొని గురువారం నిరసన వ్యక్తం చేశారు. దీనిని అడ్డుకున్న పోలీసులురావిపాటి సాయి కృష్ణతో పాటు రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ లను అరెస్ట్ చేసి పట్టాభిపురం పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు (393/2023) చేసిన అనంతరం 41%సూ% నోటీసులు ఇచ్చి స్టేషన్ బెయిల్ పైన విడుదల చేశారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ మెగా డిఎస్సి లు ప్రకటిస్తామని చెప్పిన వైకాపా ప్రభుత్వం తూతుమంత్రంగా 2021-2022 లో 10,143 పోస్టులతో ఒక జాబ్ క్యాలెండరు విడుదల చేసి ప్రతినెలా నోటిఫికేషన్ల ద్వారా పారదర్శకంగా నియామకాలు చేపడతామని ముఖ్యమంత్రి జగన్ చెప్పిన మాట అని కానీ అందుకు బిన్నంగా మాట తప్పి మడమ తిప్పి నిరుద్యోగ యువత ఆకాంక్షలను జగన్ తొక్కేసారని. విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు, ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, అధికార ప్రతినిధి సింగంశెట్టి శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీవాసరావు, కార్యదర్సులు ఈదర త్రినాద్,మాచవరపు దాసు, గుంటూరు పశ్చిమ తెలుగుయువత ప్రధాన కార్యదర్సులు షేక్ ఇమ్రాన్ ,పూసల శ్రీనివాస్, గుంటూరు తూర్పు తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు,తెలుగుయువత నాయకులు చింతా వినోద్, సన్నపు ఆదిత్య రెడ్డి, బుల్లా కుమార్ బాబు, ఉపేంద్ర, నరసింహ, తెలుగుదేశం నాయకులు షేక్ సుభాని, కొల్లి నాగుల్, దివ్యంగుల విభాగం రాష్ట్ర నాయకులు నంబూరు శ్రీనివాస్ ,శివ మరియు యువత నిరుద్యోగులు పాల్గొన్నారు.

# లాం పంచాయతీ కార్యదర్శి లీలలు..!

**గుంటూరు మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అగ్రతాంబూలం ఇచ్చే దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళా వాలంటీర్లను గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈపూరి శ్రీనివాస్ రెడ్డి తన అసభ్య ప్రవర్తనతో లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడని , అక్రమాలకు పాల్పడుతున్నాడని స్పందన కార్యక్రమంలో బాధితులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కాగా, ఈ ఫిర్యాదు పై విచారణ చేపట్టిన తాడికొండ మండల ఈ ఓ పీఆర్డీ వెంకటేశ్వర్లు లాం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న వేధింపులు ,అక్రమాలు నిజమేనని తేల్చారు. సదరు నివేదికను తాడికొండ మండల ఎంపిడివోకి సమర్పించారు. అయితే పంచాయతీ కార్యదర్శి అక్రమాల పై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాధితులు వాపోతున్నారు. లాం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అక్రమాల పై అనేక పర్యాయాలు ఉన్నతాధికారులకు నివేదించిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని స్థానికులు పెదవి విరుస్తున్నారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చనిపోయిన వ్యక్తిని లాం గ్రామంలో చనిపోయినట్లు సదరు పంచాయతీ కార్యదర్శి మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేశాడు. అక్రమ లే అవుట్ దారులతో కుమ్మక్కై భారీగా వసూళ్ళ పర్వానికి తెర తీసినట్లు చెబుతున్నారు. గతంలో పెదకాకాని మండలం వెనిగళ్ళ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నా కాలంలో అనేక అక్రమాలు వెలుగు చూడటంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. పెద్ద ఎత్తున అక్రమాలకు తెరతీసి, మహిళా వాలంటీర్లను వేధింపులకు గురిచేస్తున్న లాం గ్రామ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

**స్టేట్మెంట్ బీ - రాయపూడి రంగారావు, లాం గ్రామం** లాం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ పూరి శ్రీనివాస్ రెడ్డి దళిత మహిళా వాలంటీర్లను అసభ్య ప్రవర్తనతో వేధిస్తున్నాడు. శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న అక్రమాలపై అన్నీ ఆధారాలతో స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే విచారణకు ఆదేశించారు. విచారణ చేసిన ఈఓ పీఆర్డీ వెంకటేశ్వర్లు మేము చేసిన ఫిర్యాదులు నిజమేనని నిర్ధారిస్తూ నివేదికను తాడికొండ ఎంపిడివోకు సమర్పించారు. కానీ ఇప్పటి వరకు సదరు కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

## కేంద్ర ముఖ్యసమాచార కమిషనర్ హీరాలాల్ సామరియాకు నిమ్మరాజు అభినందనలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కేంద్ర సమాచార కమిషన్ ముఖ్య కమిషనర్ గా 1985 బ్యాచ్కు చెందిన తెలంగాణ క్యాడర్ మాజీ ఐఏఎస్ అధికారి హీరాలాల్ సామరియా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం సమాచార కమిషనర్ హోదాలో ఉన్న ఆయనకు కేంద్రం పదోన్నతి కల్పించింది. సోమ వారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధనడ్ కూడా పాల్గొన్నారు. సమాచార కమిషనర్ల ఖాళీలపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం ఇటీవల సుప్రీంకోర్టులో విచారణకు రాగా.. సాధ్యమైనంత త్వరగా పోస్టులు భర్తీ చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం నిర్దేశించింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం తాజా నియామకం చేసింది. 1960 సెప్టెంబరు 14న జన్మించిన హీరాలాల్ సామరియా స్వస్థలం రాజస్థాన్. బీఈ (సివిల్) చేశారు. గతంలో ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్, తర్వాత తెలంగాణల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. కొన్నాళ్లు కేంద్ర క్యాడర్లో పనిచేసి పదవీ విరమణ చేశారు. 2020 నవంబరు 7న కేంద్ర సమాచార కమిషనర్గా నియమితులై.. ఇప్పుడు పదోన్నతి పొందారు. ఈ బాధ్యతలు చేపడుతున్న తొలి దళిత వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆయన 2025 సెప్టెం బరు 13 వరకూ ఈ పదవిలో ఉంటారు. వీరిలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సీఎం డీగా పనిచేసిన ఆనంది రామలింగం, హిమాచల్ ప్రదేశ్ అటవీశాఖ హెడ్ ఆఫ్ ఫోర్స్-కం-ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వే టర్ గా పనిచేసిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి వినోద్కుమార్ తివారీ ఉన్నారు. కేంద్ర విద్యుత్తుశాఖ అదనపు కార్యదర్శిగా శ్రీకాంత్ నాగులాపల్లి కేంద్ర విద్యుత్తుశాఖ అదనపు కార్యదర్శిగా 1998 బ్యాచ్ ఏపీ క్యాడర్ ఐఏఎస్ అధికారి శ్రీకాంత్ నాగులా పల్లి నియమితుల య్యారు. శ్రీకాంత్ నాగులా పల్లి గతంలో ఏపీ ప్రభుత్వంలో సీఆర్డీఏ కమిషనర్, ఇంధనశాఖ కార్యదర్శిగా పనిచేశారు. కేంద్ర సమాచార కమిషనర్లుగా సోమవారం ఇద్దరి నియామకం, బాధ్యతల స్వీకారం వెంటవెంటనే జరగడం ఎంతో అభినందనీయమని వారి నియామకం పట్ల హర్షం సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు వ్యక్తం చేశారు. సామరియా తనకు ఎంతో ఆప్తులని గుంటూరు జిల్లా కలెక్టర్ గా చేసినప్పుడు ఆయనతో ఎంతో సన్నిహితంగా తాను ఉండేవాడినని నిమ్మరాజు తెలిపారు.

# మారుతోన్న పల్నాడు భౌగోళిక స్వరూపం

**(మొదటి పేజీ తరువాయి)**

కృష్ణదేవరాయలు గెలిచిన దగ్గరనుంచి పల్నాడు తిష్ట వేసిన అనేక సమస్యలలో ప్రథమంగా నిలించింది మాత్రం వరికపూడిశెల ప్రాజెక్టు. ముగ్గురు ముఖ్యమంత్రులు శంఖు స్థాపన చేసినప్పటికీ నేటికి కార్యరూపం దాల్చలేదు. దీనికి అనే అడ్డంకులు వచ్చాయి. అడవీ అనుమతుల కోసం దశాబ్దాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లభించలేదు. దీంతో ఎంపి కృష్ణదేవ రాయలు అనేక మంది కేంద్ర మంత్రులతో పాటుగా పార్లమెంటులో కూడా గళమెత్తారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం మరో వైపు ఎంపి,ఎమ్మెల్యేలు చేసిన కృషి ఫలితంగా నేటికి సాకారం అవుతోందని పల్నాడు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**70 ఏళ్ళ వరికపూడిశెల కల సాకారం:**

పల్నాడు ప్రజల స్వప్నం సాకారమైంది. చిరకాలంగా ఎదురు చూస్తున్న కల నేడు నెరవేరింది. ముగ్గురు ముఖ్యమంత్రులు శంఖు స్థాపన చేసినప్పటికీ సాకారం కాని వరికపూడిశెల ఎంపి కృష్ణదేవ రాయలు, ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, కాసు మహేష్‌రెడ్డి చేసిన కృషికి పల్నాడు ప్రజలు జేజేలు పలుకుతున్నారు. సుమారు 1.04 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్న వరికపూడి శెల ప్రాజెక్టుకు రూ.1273 కోట్లు వ్యయం అవుతుంది. సుమారు 4.50 లక్షల మంది ప్రజల దాహార్తి తీరుతుంది. ఏడు దశాబ్దఆలుగా ఇక్కడి ప్రజలు దీని నిర్మాణం కోసం ఆందోళనలు కూడా చేశారు. ఎట్టకేలకు వరికపూడిశెల ప్రాజెక్టు సాధించ కలిగారు. ఇప్పటి వరకు ఎప్రతిబంధకంగా ఉన్న అటవీ,పర్యావరణ అనుమతులు రావడంతో పల్నాడు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**నదుల అనుసందాన ప్రక్రియ కూడా ప్రారంబించాలి :**

గోదావరి-పెన్నా అనుసంధాన ప్రక్రియకు నీటినీడలు ఏర్పడంతో వైఎస్సార్ పల్నాడు కరువు నివారణపథకం అటకెక్కినట్లుగా భావిస్తున్నారు. సుమారు రూ.6020 కోట్ల వ్యయంతో నిర్మాణ అంచనాతో ప్రాజెక్టు నిర్మణం చేయాలని సంకల్పించారు. ఈపథకం నిర్మాణంతో పల్నాడులోని భూములు సస్యశ్యామలం అవుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సుమారు 9.61 లక్షల ఎకరాలు స్థిరీకరణలోకి వస్తుంది. పల్నాడు జిల్లాలోని 7 నియోజకవర్గాలతో పాటుగా, ప్రకాశం, గుంటూరు జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో ని సుమారు 79 గ్రామాలులో నీటి ఎద్దడి లేకుండా ఉంటుందని అంచనా వేశారు. ఆయా మండలాలలో గ్రామాలలో తాగు,సాగునీటి ఇబ్బందులు లేకుండా పోతాయి. అదే విధంగా 9.61 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరుగుతుందన్న భావనతో ప్రాజెక్టుకు అంకురార్పణ చేశారు. ఇదిలావుండగా, ప్రాజెక్టు లోని రెండ వభాగం నిర్మాణం పూర్తయితే ప్రకాశం జిల్లాలోని కనిగిరి,దర్శి నియోజకవర్గాలలో సుమారు 2లక్షల ఎకరాలు సాగులోకి రానున్నాయి.

**దశాబ్దాలుగా సాగు.. తాగు నీటి తిప్పలే:**

నాగార్జునసాగర్ రాకతో పల్నాడు పల్లెలు సస్యశ్యమలంగా మారాయి. గుంటూరు, ప్రకాశం జిల్లాలను కలిపి సుమారు 12 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకువచ్చిన కృష్ణవేషమ్మ సజ్జన్నం తినే స్థాయి నుంచి వరి అన్నం తినే స్థాయికి వచ్చారు. లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయి. సాగర్ రాకతో వాణిజ్య పంటలు కూడా పండాయి. ఈనేపథ్యంలో నాగార్జున సాగర్ నిర్మాణంతో పులకించి పోయిన పల్నాడు వాసులకు తిలాపాపం..తలాపిడికెడు అన్న చందంగా పాలకులు, అధికార యత్రాంగం చేసిన పొరపాట్ల కారణంగా గత మూడు దశాబ్దాలుగా తాగు, సాగునీటి తిప్పలు పడుతున్నారు. సాగర్ కుడికాల్వ ద్వార 11 లక్షల ఎకకరాలు మాత్రమే తీసుకున్న అధికారులు భౌవిష్యత్తు పరిణామాలను పరిగణలోకి తీసుకోకపోవడంతో సాగునీటి తిప్పలు ఏర్పడ్డాయి. ఉమ్మడి గుంటూరు,ప్రకాశం జిల్లాలో సుమారు 11 లక్షల ఎకరాలను స్థిరీకరణ చేస్తే, ఆ తరువాత సాగులోకి మరో 50 శాతం అంటే సుమారు 5 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరగాల్సి ఉంది. దీంతో కాల్వ చివరి భూములకు నీరు అందకపోవడంతో అన్నదాతలు ఆందోళన చేయాల్సిన దుస్థితి దాపురించింది. ఈ నేపథ్యంలో వరికెపూడి శెల నిర్మాణానికి శంఖు స్థాపన చేయడానికి పల్నాడు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి మరిన్ని అంశాలను చెప్పడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు. సాగర్ చెంతనే ఉన్నా పల్నాడు వాసులకు నీరందని దుస్థితి ఉంది. ఈ తరుణంలో కృష్ణానది నుంచి వాటర్ గ్రిడ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరాలని భావిస్తున్నారు. అదే విధంగా సాగునీటి విషయంలో ఇంకా స్థిరీకరించని భూములను స్థిరీకరణలెకి తీసుకువచ్చే విషయంలో చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలుస్తోంది.

# నిజాయితీగా ఓటు అడిగే హక్కు వైయస్సార్ సీపీదే..

**పవన్ అక్కడ అలా.. ఇక్కడ ఇలా. – నైతిక విలువలేని వాడు రాజకీయాలకు పనికిరాడు**
**అక్రమార్కులు ఎంతమంది కలిసి వచ్చినా.. గెలిచేది జగనే – వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మంత్రి అంబటి**

రాజుపాలెం మేజర్ న్యూస్ : గుండె మీద చెయ్యి వేసుకొని, నిజాయితీగా ఓటు అడిగి హక్కు ఒక్క వైఎస్సార్ సీపీకి మాత్రమే ఉందని.., గతంలో చంద్రబాబు ,పవనులు కలిసి వచ్చి ఐదేళ్ల అధికారంలో ఎంత దోచుకున్నారో ప్రజలకు తెలుసని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు స్పష్టం చేశారు. గురువారం రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామంలో జరిగిన వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడును ఉద్దేశించి అంబటి మాట్లాడుతూ దోచుకున్న ఆయన జైలుకు వెళ్లాడని, ఆయనకు సహకరించిన పవన్ తెలంగాణలో ఒకరకంగానూ ఆంధ్రప్రదేశ్లో ఇప్పుడు ఒకరకంగాను ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. అక్కడ బిజెపికి మద్దతు పలుకుతూ.. ఇక్కడ తెలుగుదేశం పార్టీతో కలిసి తిరుగుతున్నారని విమర్శించారు. అక్కడ అలా..



ఇక్కడ ఇలా నైతిక విలువలు లేకుండా ప్రవర్తించే వ్యక్తి రాజకీయాలకు అనర్హుడని విమర్శించారు. బాబులు పవన్లు ఎంతమంది కలిసి వచ్చిన ప్రజల ఆశీర్వాదం, దేవుడు దీవెనలు ఉన్నంతకాలం గెలిచేది జగనన్నేనని, అధికారంలోకి వచ్చేది వైసిపి అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ముందుగా సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల సంక్షేమ కార్యక్రమాల పట్టికలో ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి జండా ఆవిష్కరించారు రాత్రికి స్థానిక నాయకులతోనే ఆయన బస చేయనున్నారు.

## రవ్వారంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు' గ్యారెంటీ

**పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు జి.వి ఆంజనేయులు**



నూజెండ్ల మేజర్న్యూస్: మండలంలోని పుచ్చనూతల గ్రామపంచాయతీ రవ్వరం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు.చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ చంద్రబాబు పరిశ్రమలు రప్పించి, పెట్టుబడులు పెట్టించి ఆదాయం సృష్టించారన్నారు. జగన్ రెడ్డి అనే పెత్తందారుడిని ఓడించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.క్లస్టర్ ఇంఛార్జి బచ్చు అంజిరెడ్డి, మండల పార్టీ అధయక్షులు మీసాల మురళి కృష్ణ యాదవ్, మరిడి సురేష్, బత్తుల సుబ్బారావు,ఓబులాపురం వెంకట నాగయ్య,ఓబులాపురం వెంకట కోటయ్య, గౌరబోయిన శివయ్య,రావుల పల్లె గాలెయ్య, ఓబులాపురం బాల నాయుడు,పారెళ్ళ వీరాంజ నేయులు ,పారెళ్ల దాశయ్య, కొమిరిసెట్టి శ్రీను ,ముంద్రు సుబ్బారావు, వంకాయలపాటి పేరయ్య,సోమేపల్లి బ్రహ్మయ్య, రోడ్డ వీరాంజనేయరెడ్డి, రావులమల్లేశ్వరరావు,పాలిపోగుబాలగురవయ్య,కంచుమాటి.నరేష్,మట్టి బులెయ్య ,మళ్ళీకర్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ వార్మింగ్ నివారణకు కృషిచేయాలి : మున్సిపల్ చైర్మన్



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

పట్టణంలోని అసిస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం అసిస్ట్ ప్రాంగణంలో విశ్వ వివేక్ కేంద్రం వారి క్లైమేట్ చేంజ్ గ్లోబల్ వార్మింగ్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫ్ఫాని హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ కాలుష్యం విడదల, దాని వలన సంభవించే పరిణామాలు గురించి రైతులకు అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్నీ నిర్వహించటం జరిగిందన్నారు. పర్యావరణాన్ని కలుషితం కాకుండాచూసుకోవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ నివారణకు కృషి చేయాలన్నారు. వాతావరణంలోని కాలుష్యం వలన పర్యావరణం అనేక మార్పులు వస్తాయన్నారు. ఏ.ఎమ్.జి.సి.ఈ.ఓ. మాశిలామణి, అసిస్ట్ డైరెక్టర్ జేష్టి రంగారావు, గ్లోబల్ వార్మింగ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ మంజునాథ పాల్గొన్నారు.

## అమరావతిలో జరిగే సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే నంబూరు

పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతిలో ఈ నెల 10వ తేదీన సామాజిక సాధికార యాత్ర జరుగుతుందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు గారు తెలిపారు. సామాజిక సాధికారయాత్ర నేపథ్యంలో ఏర్పాట్లపై అచ్చంపేటలో మండల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సామాజిక సాధికార యాత్రలో ఎంపీలు విజయసాయిరెడ్డి, నందిగం సురేష్, మంత్రులు ఆదిమూలపు సురేష్, తానేటి వనిత మేరుగ నాగార్జున, జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ, ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, కుంభా రవి పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ధరణికోట జేబీ గార్డెన్స్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుందన్నారు. ముఖ్య నాయకులతో సమావేశం అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు పాదయాత్రగా అమరావతి



రథం సెంటర్కు సామాజిక సాధికార యాత్ర సాగు తుందన్నారు. రథం సెంటర్లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.

## 'ఘనంగా ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలి'



చిలకలూరిపేట, మేజర్న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో గురువారం వివిధ ప్రాంతాలలో "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి" కార్యక్రమం ఘనంగా ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రాఫ్ఫాని పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షులు విడుదల కమలేంద్ర, పటాన్ తలహ ఖాన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి తదితరులు పాల్గొని పట్టణంలోని 38వ వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో 16 కోట్ల 91 లక్షల 71 వేల రూపాయలను ప్రత్యక్షంగా, పరోక్షంగా నేరుగా లబ్ధిదారులకు అందచేయడం జరిగిందని వివరించారు. మరో ముఖ్య అతిథి మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నాదెండ్ల మండలం తుబాడు గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో నాలుగున్నర సంవత్సర కాలంలో 27 కోట్ల 91వేల రూపాయలు ప్రత్యక్షంగా,పరోక్షంగా నేరుగా లబ్ధిదారులకు అందచేయడం జరిగిందన్నారు. చిలకలూరిపేట రూరల్ మండలం గంగన్నపాలెం గ్రామ సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో 20 కోట్ల 27 లక్షల 67 వేల రూపాయలు ప్రత్యక్షంగా, పరోక్షంగా నేరుగా లబ్ధిదారులకు అందచేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమాలలో వైఎస్సార్సీపీ నాయకులు, జేసిఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, పట్టణ,మండల అధ్యక్షులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతిలో జరిగే సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి

**ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**యాత్ర ఏర్పాట్లపై అచ్చంపేట ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం**

అచ్చంపేట,మేజర్న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతిలో ఈ నెల 10వ తేదీన సామాజిక సాధికార యాత్ర జరుగుతుందని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు తెలిపారు. సామాజిక సాధికార యాత్ర నేపథ్యంలో ఏర్పాట్లపై అచ్చంపేటలో మండల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సామాజిక సాధికార యాత్రలో ఎంపీలు విజయసాయిరెడ్డి, నందిగం సురేష్, మంత్రులు ఆదిమూలపు సురేష్, తానేటి వనిత, మేరుగ నాగార్జున, జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ గారు, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ, ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, కుంభా రవి పాల్గొంటారని తెలిపారు.

## పోలింగ్ బూతు మా గ్రామంలోనే ఉంచాలి

**-టిడిపి జనసేన ధర్నా-**



దాచేపల్లి మేజర్న్యూస్: రాజకీయంగా ఎదుర్కోలేక నష్టపోతామన్న భావనతో గ్రామంలోని పోలింగ్ బూతులు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని టిడిపి జనసేన ఆరోపిస్తోంది. మేరకు జనసేన ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. తక్కలపాడు లో ఉన్న పోలింగ్ బూత్ ను లో ఉన్న కస్తూర్బా పాఠశాలకు మార్చారని తెలిపారు. ఓటు వేయాలంటే వృద్ధులు వికలాంగులకు చాలా ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గమనించకుండా అధికార పార్టీ నాయకులు చెప్పిన విధంగా పోలింగ్ బూతులు మార్చారని వారు ఆరోపించారు. గ్రామంలోనే పోలింగ్ బూత్ ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పరాశక్తి సిమెంట్స్ కర్మాగార విస్తరణలో భాగంగా పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని సత్రశాలలో గురువారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ లోతేటి శివశంకర్, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ నారాయణ సమీప గ్రామాల ప్రజల అభిప్రాయాలను, వినతులను పరిగణనలోకి తీసుకున్నారు. పరిశ్రమ చుట్టుపక్క ప్రాంతాల్లో అభివృద్ధి, ప్రజల వినతులను స్వీకరిస్తున్నట్లు, ఆలయాలు , పాఠశాలలు , గ్రామాల్లో ఇతర అభివృద్ధి పనులకు సాయం చేస్తున్నట్లు, ఉద్యోగ ఉపాధి విషయంలోనూ స్థానికులకే ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు కర్మాగార యాజమాన్యం ఈ సందర్భంగా పేర్కొంది. పరిశ్రమ విస్తరణతో పాటు చుట్టుపక్కల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి అన్ని విధాల సహకారం అందిస్తామని యాజమాన్యం తెలిపింది. ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా జరగడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ ఈ ప్రాంత ప్రజలు ఆశించిన అభివృద్ధిని పరిశ్రమ కచ్చితంగా చేయాలన్నారు. సమావేశంలో జెట్టిపాలెం సర్పంచ్ దావులూరి ఉదయకుమారి గ్రామంలోని మంచినీటి సమస్య, రోడ్ల దుస్థితిపై దృష్టి సారించాలని వినతి పత్రాన్ని అందించారు. సమావేశంలో పలు గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## వినుకొండ చిత్రకారునికి జాతీయ అవార్డు

వినుకొండ మేజర్ న్యూస్: మండలంలోని గోకనకొండ గ్రామానికి చెందిన వల్లెం కృష్ణ ,ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్ వద్ద చిత్రకళ నేర్చుకుంటున్నాడు. చోడవరం చిత్రకళా నిలయం వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకళా పోటీలలో కృష్ణ చిత్రించిన " మాతృత్వం" చిత్రానికి జాతీయ స్థాయిలో మెరిట్ ప్రత్యేక జ్యూరీ అవార్డు అందుకున్నారు. గురువు జెస్టిస్, వినుకొండ ప్రముఖులు కళాకారులు కవులు న్యాయవాదులు పాస్టర్లు వివిధ కళాసంస్థల



నిర్వాహకులు కృష్ణ ను అభినందించారు. మొదటి ప్రయత్నంలోనే అవార్డు సాధించిన అతనికి ఎన్నో అవార్డులు వరించాలని అభిలాష వ్యక్తంచేశారు.

# దీపావళి టపాసులతో తస్మాత్ జాగ్రత్త : డాక్టర్ అనూష



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : దీపావళికి పర్యావరణ హితమైన పదార్థాలతో తయారు చేసిన టపాసులు కాల్చి జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పీ అనూష అన్నారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆమె వివరించారు. దీపావళి పండుగలో గాలిలోకి తక్కువ విషవాయువులను విడుదల చేసే గ్రీన్ కాకర్స్ కాల్చడం మంచిదన్నారు. టపాసులు కాల్చే సమయంలో ప్రమాదవశాస్తు చేతులు, శరీరం కాలితే కాలిన ప్రదేశాన్ని చల్లని నీటితో కడిగి కొబ్బరి నూనె రాయాలన్నారు. ఐసు, వెన్న పెట్టరాదు అన్నారు. కాలిన చోట బొబ్బలను చిదిపిన ఇన్ఫెక్షన్ ఎక్కువ అవుతుంద న్నారు. టపాసులు వల్ల వచ్చే విషవాయువులు వలన ఊపిరితిత్తులు, ఆస్తమా సమస్యలు వస్తాయన్నారు. టపాసుల పెద్ద శబ్దాలు వలన పిల్లలు చెవిటి వారయ్యే ప్రమాదం ఉందన్నారు. గర్భిణీ మహిళలు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు బాణాసంచా కాల్పుల పెద్ద శబ్దాలకు దూరంగా ఉండాలన్నారు. టపాసులలో కంటికి హానికరమైన కెమికల్స్ ఉన్నాయని కంటిలో కాకర్స్ నలుసులు పడినప్పుడు చల్లటి నీటితో శుభ్రంగా కడుక్కోవాల న్నారు. పిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు దగ్గర ఉండాలన్నారు. టపాసులు కాల్చేటప్పుడు పక్కనే బకెట్ తో నీరు పెట్టుకొని కాళ్లకు చెప్పులు, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలన్నారు. కాకర్స్ పోదులు కంటిలో పడకుండా కళ్ళకు అద్దాలు ధరించాలన్నారు. మద్యం సేవించి టపాసులు కాల్చరాదన్నారు. టపాసులు కాల్చే సమయంలో జరిగిన ప్రమాదాల తీవ్రతలను బట్టి సమీపంలోని హెల్త్ సెంటర్లలోని వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలని డాక్టర్ అనూష అన్నారు.

# దుగ్గిరాలలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ డే వారోత్సవాలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల లో గురువారం భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే మరియు ఫ్లాగ్ డే ని ఘనంగా నిర్వహించారు .ఈనెల 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరుగునున్న వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల గైడ్ విద్యార్థినులు మండలంలోని ఎమ్మార్వో, ఎండిఓ, ఉపాధ్యాయ సిబ్బందికి ఫ్లాగ్ స్టిక్కర్స్ ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థి నులకు డ్రాయింగ్ నిర్వహించి బహుమ తులు అందజేశారు. వారోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామంలో. పాఠశాల ప్రధా నోపా ధ్యాయ ఉపాధ్యాయురాలు శోభా దేవి మరియు ఉపాధ్యాయుల ఆధ్వ ర్యంలో ర్యాలీని నిర్వహిం చారు. భార త్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే విశిష్టతను, సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కలిగిం చారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల గైడ్ విద్యార్థులు ప్రధానో పాధ్యాయులు శోభా దేవి, గైడ్ కెప్టెన్ కామాక్షి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ పాలనలో ఏపీ హ్యాపీ

**ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ప్రజాకాంక్షలకు అనుగుణంగా పాలన జిల్లా పార్టీ అధ్యక్షుడు డొక్కా**

**వైసీపీకే ప్రజల మద్దతు - ఎమ్మెల్యే మద్దాళి గిరి**

**సచివాలయాల్లో అభివృద్ధి-సంక్షేమ బోర్డుల ఆవిష్కరణకు శ్రీకారం**



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర చరిత్రలో మున్నెన్నడూ కనీవినీ ఎరుగని విప్లవాత్మకమైన సంస్కరణలతో జరుగుతున్న సుపరిపాలన పుణ్యంగా ఏపీ మొత్తం హ్యాపీగా ఉందని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యా నించారు. అందుకే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మీకు మంచి జరిగిందని భావిస్తేనే మాకు ఓటేయండని ధైర్యంగా.. నేరుగా.. ప్రజలకే పిలుపి చ్చారని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలబ డి, వైయస్ జగన్‌ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించా లని ఆయన కోరారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, వైసీపీ గుంటూరు క్లస్టర్ - 3 పరిధిలోని శ్యామలానగర్ జీరో లైన్‌లో గల 101వ సచివాలయంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పూర్తి వివరాలతో కూడిన బోర్డులను జిల్లా పార్టీ అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే మద్దాళి గిరి, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాస్ తదితరులతో కలిసి లేళ్ళ అప్పిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దాళి గిరి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం ఎందరో నాయకులు మన రాష్ట్ర ముఖ్యమంత్రు లుగా పని చేశారు కానీ... దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిలా పేదల జీవితాల్లో మార్పు తెచ్చిన ముఖ్యమంత్రి మరొకరు లేరని తెలిపారు. విద్య, వైద్యం ఉచితంగా అందించడం ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని నమ్మి ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలు ప్రవేశపెట్టిన మహానుభావుడు రాజశేఖరరెడ్డి అని కీర్తించారు. ఈ విషయంలో ఆయన ఒకడుగు ముందుకు వేస్తే... రాజన్న తనయుడు జగనన్న నాలుగడుగులు ముందుకు వేసి పేదల జీవితాల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడిం చారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీ తంగా.. అర్హతే ప్రామాణికంగా.. నేరుగా లబ్ధిదా రుల బ్యాంకు ఖాతాలో బటన్ నొక్కి నగదు జమ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు. ఫలితంగానే అవినీతి రహిత.. అభివృద్ధి - సంక్షేమ సహిత పాలనలో ప్రజలంతా నిశ్చింతగా మెరుగైన సమాజంలో మేలైన జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పేదరిక నిర్మూలనకు జగన్ పూనుకోవడం సహజంగానే నచ్చని పెత్తందారులంతా తమ సహజమైన బూర్జువా మనస్థత్వంతో గుంపు కట్టి వచ్చే ఎన్నికల్లో దండయాత్రకు సిద్ధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయత్నాలను పూర్తి చైతన్యంతో గమనించి, గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో జరిగిన మేలును దృష్టిలో ఉంచుకుని, పేదల గెలుపుకు, వారి జీవితాల బాగుకు జగన్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడు తూ, రాజకీయంగా ప్రజల అవసరాలు ఎప్పటికప్పు డు మారుతూ ఉంటాయన్నారు. అలా మారుతున్న ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని తెలిపారు. ఈ క్రమంలో అనేక కొత్త పథకాలతో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం చిత్తశుద్ధితో కృషి చేశారని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మరింత మెరుగవ్వాలంటే మళ్ళీ జగనే ముఖ్యమంత్రి కావాలన్నారు. ఇది తాము చెబుతున్న మాట కాదనీ ప్రజల భావన అనీ ఆయన తెలిపారు.ఎ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, నాలుగున్నరేళ్ళ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, జరిగిన మంచి గురించి ప్రజలకు మరోసారి తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ క్రమంలో శ్యామలానగర్ సచివాలయంలో జరిగిన కార్యక్రమాల వివరాలను ఆయన వెల్లడించారు. ఈ ఒక్క సచివాలయం పరిధిలోనే 13 కోట్ల 31 లక్షల రూపాయల ప్రగతి పనులు, లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటిని అమలు పరచని వైనాన్ని కూడా ప్రజలకు సోదాహ రణంగా వివరిస్తూ ముందుకు సాగుతామన్నారు. జగన్ హయాంలో మేనిఫెస్టోలో చెప్పినవే కాక చెప్పనివి కూడా అమలు చేసిన నిజాలను ప్రజలు నిశితంగా పరిశీలించి స్వయంగా తమంతట తామే జగన్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వైసీపీ గుంటూరు క్లస్టర్ - 3 అధ్యక్షుడు బత్తుల దేవానంద్, స్థానిక పార్టీ ఇన్‌ఛార్జ్ టిఎల్వీ వీరాంజ నేయులు, కార్పొరేటర్లు గేదెల రమేష్, అడకా పద్మావతి, సాధు రాజేష్, నిమ్మల వెంకటరమణ, అందుగుల సంతోష్, గోపీ శ్రీనివాస్, పార్టీ నేతలు ఇన్నారెడ్డి, హరిప్రసాద్, బోగిశం ప్రసాద్, చల్లా శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్ : కత్తెర



తుళ్లూరు మేజర్ న్యూస్ పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వచ్చారని తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జి కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు తుళ్లూ రులో గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద వై నీడ్స్ జగన్ కార్యక్రమా నికి ఆయన విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సచివాలయానికి వివిధ పథకాల కింద 26 కోట్ల రూపాయలు ప్రభుత్వం పంపిణీ జ చేసినట్లు తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ నియోజకవర్గం పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి చెప్పారు తుళ్లూరులో గురువారం జరిగిన వై నీడ్ జగన్ ఏపీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడా రు ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని నిధులను బటన్ నొక్కి విడుదల చేశారని చెప్పారు ఇటువంటి కార్యక్రమాలు చేసిన ముఖ్యమంత్రి ఎవరు లేరని అన్నారు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చాలని తెలిపారు విద్యా వైద్యం వ్యవసాయం విషయంలో అధిక ప్రాధాన్యత ఇవ్వటమే కాకుండా పేదలకు కావలసిన సంక్షేమ అందించాలని తెలియజేశారు 14 సంవత్సరాల పాలనలో చంద్రబాబు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాను చేసిన కార్యక్రమాల వివరాల ను బహిరంగంగా తెలియజేస్తున్నారని చెప్పారు ఇటువంటి ముఖ్యమంత్రి తిరిగి గెలిపించుకుంటే రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి వెల్లి విరుస్తుందన్నారు రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషగిరి వైసీపీ నాయకులు శృంగారపాటి సందీప్ రమణారెడ్డి ఆలోకం సురేష్ బండి ప్రసాద్ ఎంపీడీవో శ్రీనివాస్ పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## సివిల్స్ , గ్రూప్-1, గ్రూప్ -11 పరీక్షలపై నవంబర్ 26 న ఉచిత అవగాహన సదస్సు

గుంటూరు, మేజర్ న్యూస్ : యూపీఎస్సీ ద్వారా ప్రతి సంవత్సరము భర్తీ చేసే ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ ఎస్, ఐ ఆర్ ఎస్, ఏపీపీఎస్సీ లకు అతి త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుంది. గ్రూప్-1, గ్రూపు-11 పోస్టుల నోటిఫికే షన్లలి గురించి, నూతన సిలబస్ పరీక్షా విధానం, ప్రిపరేషన్ విధానం గురించి ఉచిత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టార్గెట్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ అన్నపురెడ్డి ఉషారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపా రు.. ఆసక్తి గల ఏదైనా డిగ్రీ చదివిన , చదువుతున్న యువతీ యువకులు మీ పేరు, విద్యార్హత వివరాలను ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని కోరారు. 9010304089, 9030562728, 8885872889 ఈ దిగువ నంబర్లకు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు.అవగాహన సదస్సు కు హాజరైన వారికి జనరల్ స్టడీస్ అంశాలపై 100 మార్కులకు మెరిట్ పరీక్ష ఉంటుంది..మెరిట్ మార్కులు వచ్చిన వారికి కోచింగ్ ఫీజులో 90% వరకు రాయితీ ఉంటుంది.. నవంబర్ 27 నుండి కోచింగ్ ప్రారంభం అవుతుందని నిర్వాహకులు తెలిపారు.

## నేడు పొన్నూరులో డయల్ యువర్ ఆర్టీసీ డిఎం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు డిపోలో డయిల్ యువర్ ఆర్టీసీ డి.యమ్,డిపో మేనేజర్ కార్యక్రమము శుక్రవారం ఉదయం 10.00 నుండి 11.00 గంటల వరకు ఆర్టీసీ డిపో కార్యక్రమం జరుగుతుందని స్థానిక ఆర్టీసీ డిఎం అజిత కుమారి గురువారం తెలిపారు . పొన్నూరు ఆర్టీసీ డిఎం అభివృ ద్ధికి సంభందించిన విషయాలపై తమ అమూల్యమైన సూచనలు,సలహాలు ఇవ్వవలసినదిగా ఆమె కోరారు. తమ అమూల్యమైన సలహాలను 08643-244441 కు ఫోన్ ద్వారా తెలియజేయగలరని కోరారు.

## మహాభారత సభాపర్వంపై ప్రవచనాలు



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై మహాభా రతం ధారావాహిక ప్రవచనాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉపన్యాస భూషణ శ్రీమాన్ గుదిమెళ్ళ శ్రీకూర్మనాథ స్వామి సభాపర్వంలోని దశమస్కంధంలో జరాసంధుడు-భీముని మధ్య జరుగుతున్న పోరాటంలో శ్రీకృష్ణుడి సూచన మేరకు భీముడు జరాసంధుడి శరీరాన్ని రెండు భాగాలుగా చీల్చి రెండు భాగాలను వేరే వేరే దిక్కు విసిరేసాడని ,ఆ విధంగా జరాసంధుడు అస్తమిస్తాడని ప్రవచనంలో తెలిపారు. మహాభారతంలోని సభాపర్వ విశేషాల ను అర్ధ సహితంగా భగవత్ భక్తులకు గుదిమెళ్ళ శ్రీకూర్మనాథస్వామి సవివరం గా వివరించారు. తొలుత ఆలయ కమిటి అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## మద్దాలి గిరి ఒళ్ళు దగ్గర పెట్టుకో..!

**కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి టికెట్ మీద గెలిచి వైసీపీలో దూకిన జంపింగ్ ఎమ్మెల్యే మద్దాలి గిరి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర (నానీ) హితవు పలికారు. ఆయన దత్త పార్టీ వైసీపీ ప్రచారం చేసుకుంటే ఎవరికి అభ్యంతరం ఉండదని, టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల పై అసత్య ప్రచారం చేస్తే నీకు తగిన బుద్ధి చెబుతామన కోవెలమూడి రవీంద్ర హెచ్చరించారు. గురువారం పశ్చిమ నియోజకవర్గం 23వ డివిజన్ లో నగరంపాలెం 3బొమ్మల సెంటర్ నుండి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్‌తో కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫెస్టోతో పాటు వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర (నానీ) మాట్లాడుతూ... అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత, విజన్ ఉన్న నాయకుడు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి భవి ష్యత్తు ఉంటుందని , జగన్‌రెడ్డి పాలనలో యువతకే కాదు రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా పోయిందని విమర్శించారు. రాష్ట్ర భవిష్య త్తు కోసం చంద్రబాబు ఎన్ని కష్టాలనైనా చిరునవ్వుతో ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మద్దాలి గిరి శ్యామల నగర్ లోని ఓ సచివాలయంలో కార్యక్రమం నిర్వహించి, చంద్రబాబు ప్రకటించిన 3సిలెండర్లు ఉచితంగా ఇస్తామన్నదాంట్లో ఎటువంటి నిజం లేదని, చెప్పటం నీ దివాళా కోరుతనానికి నిదర్శనమన్నారు. ఇకనైనా నువ్వు ఇటువంటి పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు మానుకోపోతే నీకు తగిన రీతిలో బుద్ధిచెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మ్యాని, డివిజన్ అధ్యక్షులు లామ్ వర్ధన్, గంటా పెద్దబ్బాయి,మౌలిక, గాదె మురళి, లామ్ నవమి, ప్రసాద్, దర్శనపు యాకోబు, ఇంతియాజ్,టైలర్ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం లే అవుట్ లలో ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు ప్రణాళిక ప్రకారం తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె ఎస్ జవహర్ రెడ్డి కి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్. జవహర్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రీ సర్వే, హౌసింగ్, స్వామిత్వ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ పథకం పనులు, జల్ జీవన్ మిషన్, క్యాస్ట్ సర్వే పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్.జవహర్ రెడ్డి జిల్లాల వారీగా సమీక్షించి సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాలయం వీసీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లా డుతూ ఇళ్ళ నిర్మణాలతో పాటు లే అవుట్ లలో అభివృద్ధ మౌలిక సౌకర్యాలు పనులు పూర్తి చేసేందుకు అధికారులతో కలసి నిరంతరం పర్యవేక్షిస్తున్నా మన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈఓ మోహనరావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, పశు సంవర్ధకశాఖ జెడీ జెపీ వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, సిపిఓ శేషశ్రీ, పంచాయితీ రాజ్ ఎస్ఈ బ్రహ్మ య్య, జిల్లా సహకారశాఖ అధికారి వీరాచారి పాల్గొన్నారు.

## ప్రజలకు బ్యాంకు ఖాతాల ద్వారా సంక్షేమ పథకాలు అందజేత




పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు రూరల్ గ్రామం మాచవరం గ్రామంలో మొట్టమొదటిగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి.. అనే వినూత్న నూతన కార్యక్రమానికి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య శ్రీకారం చుట్టారు. మౌలిక సదుపాయాల కల్పన దిశగా మాచవరం గ్రామాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సుమారు 32.67 కోట్ల రూపాయలను గ్రామ ప్రజలకు నేరుగా, సంక్షేమ పథకాల ద్వారా, వివిధ మౌలిక అభివృద్ధి కార్యక్రమాల సంక్షేమ పథకాలు అందజేశారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ఎన్నడూ లేని విధంగా మన జగనన్న ప్రభుత్వంలో పూర్తి పారదర్శకంగా సుపరిపాలన చేస్తూ అందరి మన్ననలు పొందుతూ అభివృ ద్ధియే మంత్రంగా కొనసాగుతున్న జగనన్న ప్రభుత్వం అన్నారు. ప్రతి కుటుంబంలో చిరునవ్వులతో కూడిన సంతోషాన్ని నీకు సంక్షేమ పథకాల ద్వారా ఇచ్చిన పరిస్థితి ఉందన్నారు. ప్రతి ఇంటికి లబ్ది పొంది ఉంటే ఒక్కసారి ఆలోచించి మా ప్రభుత్వానికి సహకరించండి అనే దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారని ఘంటా పదంగా చెప్పగల పరిస్థితి ఉందన్నారు. ప్రతి వ్యక్తి మనసుతో ఆలోచించి మనకు జరిగిన మంచి గురించి ఆలోచించి తీసు కలవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల జెసిఎస్ కన్వీనర్ భవనం వంశీరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు , వైసిపి నేత షేక్ సర్దార్, మాచవరం గ్రామ సర్పంచ్ మిక్కిలి సునీత , గ్రామ ఎంపీటీసీ తలతోటి ఏసు మణెమ్మ, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, గ్రామ నాయకులు, మండల నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరువ చేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం



పెదకాకాని మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాలనాపరమైన విధాన నిర్ణయాలలో అభివృద్ధి కార్యక్రమాలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని వాలంటీర్ వ్యవస్థ, సచివాలయాల ఏర్పాటుతో ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు వెళుతున్నాయని పొన్నూరు నియోజకవర్గ వైసిపి అబ్జర్వర్ జి అంజిరెడ్డి అన్నారు మండల పరిధిలోని నంబూరు గ్రామంలో సచివాలయం వన్ పరిధిలో జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా జగనన్న సంక్షేమ పథకాల వివరాల పట్టికను అంజిరెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని అందులో భాగంగానే భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా రాష్ట్రంలో నాలుగు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి సేవలతో ప్రజలకు గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు ఎంతో ముందు చూపుతో ముఖ్యమంత్రి రైతుల సకల సమస్యలు గ్రామాల్లోనే పరిష్కారం కావాలని రైతులు అధికారులు చుట్టూ తిరిగే పద్ధతి మారాలని ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారని అవి భారతదేశానికే రోల్ మోడల్ గా నిలిచాయని అన్నారు జగనన్న సురక్ష పేరుతో ప్రజల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వం తీసుకొని ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తుందని అందులో భాగంగానే క్యాంపులు ఏర్పాటు చేసి సమర్ధులైన వైద్యులతో ఉచిత వైద్యం గ్రామాల్లోనే అందిస్తున్నారని ఈ ప్రక్రియను గమనించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏపీపై ప్రశంసలు కురిపించిందని తెలిపారు దేశంలో ఇతర రాష్ట్రాల కంటే ఎంఎస్ ఎంఈల ఏర్పాట్లలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని అన్నారు నియోజకవర్గ ప్రత్యేక అధికారి వందనం మాట్లాడుతూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి సచివాలయాల ఏర్పాటుతోపాటు పేదలందరికీ గృహ వసతి ఏర్పాటు చేయడం ఒక్క నంబూరు గ్రామంలోనే ఐదు లేఔట్లతో ఏర్పాటైన జగనన్న కాలనీలే నిదర్శనం అన్నారు ఎంపీపీ శ్రీనివాసరావు మాటాడుతూ ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి అనే విషయాన్ని ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు నంబూరు సచివాలయం వన్ పరిధిలో ఉన్న 1326 కుటుంబాలకు 22 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శ నం అన్నారు నాడు నేడు కార్యక్రమంతో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలు సైతం పరిష్కారం అయ్యాయని పాఠశాలలు వైద్యశాలలు రూపురేఖలు మారి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ సయ్యద్ సుభాని మాట్లాడుతూ గత పాలకుల పాలనకు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు తేడా గమనించాలని కోరారు కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇంటింటికి తిరిగి జగనన్న సంక్షేమ పథకాల క్యాలెండర్లు ప్రజలకు అందజేసి వారి ఇంట్లో ఆ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వారికి వివరించి ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి అనే వాదనపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు కార్యక్రమ లో గ్రామ సర్పంచ్ జ్యోతి కృష్ణ పశ్చిమ డెల్టా మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి నాయ కులు సేసి రెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది



తాడికొండ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెని క్రిస్టినా పేర్కొన్నారు తాడికొండ నియోజకవర్గం ఫిరంగిపురం లో జరిగిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు నవరత్నాల ద్వారా పేదలకు సంక్షేమాన్ని అందించడమే కాక పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేశారని చెప్పారు పేదల కోసం పాటుపడే జగన్మోహన్ రెడ్డిని మరల గెలిపించుకుంటేనే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి అమలు జరుగుతా యి అన్నారు సచివాలయ వ్యవస్థ ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రజల వద్దకు పాలనను అందించారని చెప్పారు దేశంలోనే ఇటువంటి సంక్షేమాన్ని అభివృద్ధిని చేస్తున్న ముఖ్యమంత్రి ఎవరూ లేరని కొనియాడారు రానున్న ఎన్నికల్లో ఆయన గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు ఈ సందర్భంగా ఆ సచి వాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల వివరాల బోర్డును ఆవిష్కరించారు అదేవిధంగా వైఎస్ఆర్సిపి జెండాను ఎగురవేశారు కార్యక్రమం లో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది :కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని వైసిపి తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు దామరపల్లి గ్రామంలో గురువారం వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి సురేష్ కుమార్ మాట్లా డారు రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నవరత్నాలను తీసుకురావటం జరిగిందన్నారు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నూరు శాతం అమలు చేయటం జరిగిందన్నారు కులమత పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికి ఎంతోకొంత ప్రభుత్వం సహాయపడిందన్నారు ఒక్క దామరపల్లి గ్రామంలో రూపాయలు 23 కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిడిపి పేదల గురించి పట్టించుకోలేదన్నారు గడిచిన నాలుగున్నర సంవత్సరాలు కాలంలో వినూత్నమైన అభివృద్ధి సాధించామన్నారు పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు మందూరు చేయటం జరిగిందన్నారు ఇప్పటికే 22 లక్షల ఇల్లు పూర్తి అవటం జరిగిందన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఆంధ్రప్రదేశ్లో జరిగిందన్నారు ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు కరపత్రాలు పంపిణీ చేశారు కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి పార్టీమండల అధ్యక్షులు బి వెంకటేశ్వర రెడ్డి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ అధికారులు పాల్గొన్నారు

## జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రారంభం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 1వ వార్డులో ఆ పార్టీ కమిటీ సభ్యులు పర్యటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్న ఏసోబు మాట్లాడుతూ జగన్ నాలుగేళ్ల పాలనలోని అమలుపరిచిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆయా వార్డులలో పర్యటించి ప్రతి ఇంటికి చేకూరిన లబ్ధి తోపాటు పట్టణంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన అభివృద్ధిని తెలిపారు. కార్యక్రమంలో సుమారు రెండు నెలల పాటు కార్యక్రమం జరగనున్నట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ చైర్మన్ లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, షేక్ జలీల్, పోలా శ్రీనివాసరావు, ఉప్పలపాడు జానీ, కౌన్సిలర్లు గట్ల అరుణ కోటిరెడ్డి, షేక్ కరీముల్లా, అల్లి జీవన్, జానీ భాష, గృహ సారథులు, వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14న మెగా అప్రెంటిస్ మేళ



మాచర్ల, మేజర్‌న్యూస్: ఈనెల 14న స్థానిక ఆర్. ఐ.టి.ఐ కళాశాలలో మెగా అప్రెంటీస్ మేళా జరగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.ఎస్.వి ప్రసాద్ బాబు తెలిపారు. గురువారం ప్రసాద్ బాబు మాట్లాడుతూ గతంలో ఒక సంవ త్సరం, లేదా రెండు సంవత్సరాల పాటు వివిధ ట్రేడ్ లలో శిక్షణ పొందిన విద్యార్థులు ఈ అప్రెంటిస్ మేళా కు హాజరు కాగలరని, ఉదయం 10 గంటలకు జరగనుందని, మేళాకు వివిధ కంపెనీల నుండి ప్రతినిధులు రానున్నా రన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మిరప పంట పొలాలను పరిశీలన



ఈపూర్, మేజర్‌న్యూస్: ర్షాభావ పరిస్థితుల్లో నీటి ఎద్దడి నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి బెన్నీ గురువారం బొమ్మరాజుపల్లి గ్రామంలోని పలు మిరప పంట పొలాలను పరిశీలించి రైతులను ఉద్దేశించి తెలిపారు. మిరప పంట పండించే పొలాలు అన్నీ కూడా బిందు సేద్యం ( డ్రిప్ ఇరిగేషన్ ) విధానంలో నీటి వినియోగం చేసుకోవాలని రైతు సోదరులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి బెన్నీ , మండల ఉద్యాన శాఖ అధికారి డి. నవీన్ కుమార్,గ్రామ ఉద్యాన శాఖ సహాయకులు గన్నే సైదులు , ఏలీయా మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు సల్మా, ఆనంద్ బాబు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్ర పై విమర్శలు

వినుకొండ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు మాట్లాడుతూ ఇది బస్సు యాత్ర కాదు జగనన్న భజ న యాత్రగా అన్నట్టుగా ప్రజలు అనుకుంటున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు! అభివృద్ధి ఏది! ఎక్కడో మాకు కనిపిం చడం లేదన్నారు. నా ఎస్సీలు, నా బిసిలు, నా ఎస్టీలు అన్నారు.

## “బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ” ర్యాలీ



నరసరావుపేట, మేజర్‌న్యూస్: ప్రజల కోసం,కార్యకర్తల కోసం ప్రాణమిచ్చే నాయకుడి పట్ల అభిమానం ఏ స్థాయిలో ఉంటుందో నరసరావుపేట 20వ వార్డు టీడీపీ శ్రేణులు నిరూపించారు.”బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమం నిర్వహణలో భాగంగా నరసరావుపేట 20వ వార్డుకు వచ్చిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబుకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.జోరు వర్షంలోనూ కార్ల ర్యాలీతో హోరెత్తించారు.అరవింద బాబుతోనే నియోజకవర్గ అభివృద్ధి,చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని శ్రేణులు పిలుపునిచ్చారు.నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేదు,సంక్షేమం లేదు,ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని డా??చదలవాడ అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపడంతో పాటు ప్రజల్ని సొంత కాళ్ళపై నిలబెట్టే సత్తా చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందన్నారు.ఈ మేరకు “బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ” కరపత్రాలు పంపిణీ చేశారు.తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.మహాశక్తి పథకాలతో మహిళా శక్తిని,యువగళం నిరుద్యోగ భృతితో యువతకు భరోసాను,అన్నదాత సుఖీభవతో రైతన్నలకు,రక్షణ చట్టంతో బీసీలకు భరోసా చంద్రబాబుతోనే సాకారమవుతుందన్నారు.చంద్రబాబును గెలిపించుకుందాం..రాష్ట్రాన్ని సుభిక్షంగా మార్చుకుందామని డా??చదలవాడ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము,డాక్టర్ కడియాల లలిత్,బొప్పూడి వెంకాయమ్మ,గాదెల రాఘవరావు,బండారు రాధమ్మ,గుత్త అంకమ్మ చౌదరి,నారిశెట్టి శర్మ,వేముల శివ,గాదెల ప్రసాద్,చాలాసాని పూర్ణయ్య,వేమవరపు సత్యం,గాదెల బాలా శ్రీనివాసరావు,నజీర్ షైక్,రావెళ్ల పెద్ద నాగేశ్వ రావు,గాదెల హనుమంతరావు,కుంచల అంకమ్మ, బొప్పూడి శ్రీనివాసరావు,బండారు అఖిల్,విరగంధం వెంకటేష్ మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నెల రోజుల్లో బైపాస్ పనులు పూర్తి జన సైనికులకు హామీ



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణ బైపాస్ రోడ్డు పనుల పూర్తిపై సరైన స్పష్టత లేనందున,తుమ్మలచెరువు టోల్ ప్లాజా వద్ద నిరసన తెలియజేయటానికి వెళ్తున్న జనసేన నేతలను పోలీసులు అరెస్టు చేసి స్టేషనుకి తరలిం చారు.ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు కూడా లేకుండా ప్రభుత్వ చర్యలు ఉన్నా యని, జనసేన నేతలు మండిపడ్డారు.ఈ సందర్భంగా జన సేన నేతలు మాట్లాడుతూ,ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు నెలల్లోనే పట్టణ బైపాస్ రోడ్డు పూర్తి చేస్తామని మాయ మాటలు చెప్పి, ఈ ప్రాంత ప్రజల ఓట్ల ద్వారా గెలిచి, అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటినా ఇంతవరకు బైపాస్ పూర్తి చేయకపోవడం తో,మేము శాంతియుతంగా నిరసన తెలియజేద్దామని ఉద్దేశంతో తుమ్మలచెరువు వెళు న్న క్రమంలో పోలీసులు స్టేషనుకు తరలించారని వాపోయారు.సీఐ ఆంజనేయులు క్యాబ్ సంస్థ అధికారులను పిలిపించి మాట్లాడించారని జనసేన నేతలు తెలిపారు. నెలరోజుల వ్యవధిలో బైపాస్ పూర్తి చేస్తామని,క్యాబ్ సంస్థ అధికారులు జనసేన నేతలకు తెలియజేశారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం




నరసరావుపేట, మేజర్‌న్యూస్: రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు గురువారం స్థానిక ఏపీ టీ డబ్ల్యూ ఆర్ స్కూల్ ఫర్ గర్ల్స్ స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఏ . శోభారాణి పాల్గొని మాట్లాడారు. న్యాయ సేవల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను, ఉచిత న్యాయ సేవలు, న్యాయ విజ్ఞాన సదస్సులు , లోక్ అదాలత్ అంటే ఏమిటి దాని ఉపయోగాలు తెలిపారు. మహిళల హక్కులు, బాలల హక్కులు, అనేక కుటుంబ కలహాల సమస్యలు, భార్య భర్తల లీగల్ సంబంధించిన ఏ సమస్య అయినా ఈ మండల న్యాయధికార సంస్థని వెంటనే కలిసి న్యాయం కోరవచ్చుని , సలహాలు పొందవచ్చని ఆమె తెలిపారు. ఉచిత న్యాయ సలహాల కోసం మహిళలు విభిన్న ప్రతిభావంతులు విద్యార్థిని విద్యార్థులు, వెనుకబడిన తరగతుల వారు, దారి ద్ర రేఖకు దిగువ ఉన్న ప్రజలు ఈ లోక్ అదాలత్ సేవలను పొందుటకు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి ఏడుకొండలు, న్యాయవాది ఎస్ ప్రసాదు, పేరా లీగల్ వాలంటీర్, ఎం కాంచన, వన్ టౌన్ ఎస్సై వై. వినోద్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి బి సుకన్య ఏపీ టీ డబ్ల్యూ ఆర్ స్కూలు మరియు సిబ్బంది పాల్గొన్నారు .

## నూతన కమిటీకి అభినందన



వినుకొండ, మేజర్‌న్యూస్ : చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి 2 దశాబ్దాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నూతన కమిటీ పరిచయ కార్యక్రమాన్ని పట్టణ సీఐ మరియు మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో నిర్వహించారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు పట్టణ సీఐ మున్సిపల్ కమిషనర్లకు పూల బొకేలు అందజేశారు. ఆయాకార్యాలయాల్లో గుమ్మడి మాట్లాడుతూ వినుకొండలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని అలాగే డ్రైనేజీలు పూడి పోయి మురుగు నీరు వెళ్లే మార్గం లేక దోమల విపరీతంగా పెరిగాయని వాటి ద్వారా మలేరియా టైఫాయిడ్ జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మున్సిపల్ కమిషనర్ కు తెలియజేశారు. అదేవిధంగా సీతయ్య నగర్ కాలువ కట్ట లైను సిమెంట్ రోడ్డు ప్రక్కన డ్రైనేజీ అనేది ఇంతవరకు కట్టలేదని తద్వారా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వినతి పత్రం అందజేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ చేపడుతున్న ప్రజాహిత, ప్రమాద నివారణ కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులు అభినందించారు. మున్సిపల్ కమిషనర్, పట్టణ సీఐలు మాట్లాడుతూ చైతన్య స్రవంతి స్వచ్ఛంద సంస్థ తెలిపిన సమస్యలపై స్పందిస్తామని 20 సంవత్సరాలుగా సేవా సంస్థ నడపడం, వృద్ధాశ్రమం నిర్వహించడం సామాన్యమైన విషయం కాదని చైతన్య స్రవంతి, గుమ్మడి వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు గుమ్మడి వెంకటేశ్వర్లు అభినందించారు. కార్యక్రమంలో చైతన్య స్రవంతి గౌరవ సలహాదారులు ప్రముఖ న్యాయవాది పి. సైదారావు సంస్థ అధ్యక్షులు లాయర్ సిద్దయ్య యువజన విభాగం సభ్యులు సద్దాం, గోరంట్ల లింగయ్య, బండి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి వి ఆర్ ఓ నాగరాజుపై చర్యలు తీసుకోండి



వినుకొండ, మేజర్‌న్యూస్: నరసరావుపేట ఆర్డిఓ కి వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీలోని బ్రాహ్మణపల్లి వి ఆర్ ఓ నాగరాజు ప్రభుత్వ భూములు ఆక్రమణదారులకు మద్దతుగా ఉంటూ, పట్టా భూములు రికార్డులు తారుమారు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడనీ తన కు అన్యాయం జరిగిందని సురభి ఏడుకొండలు గ్రీవెన్స్ సెల్లు లో కలెక్టర్ కి అర్జీ ఇవ్వడం జరిగింది.అనేకమంది రికార్డులు తారుమారు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నాడు, సర్వేనెంబర్ 68, 86 %దీ%, చెరువు పోరంబోకు లో నాగరాజు బంధువులు ఇల్లు నిర్మాణం చేశారు,విఆర్ఓ నాగరాజు రీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో ఒకరు భూములు మరొకరి పేరుతో రికార్డుల్లో ఎక్కిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడు, స్థానిక అధికారులు కూడా ఇతనిపై చర్యలు తీసుకోకపోవడంతో ప్రజాసంఘాలు ఆర్డిఓ ని కలిసి అతనిపై ఫిర్యాదు చేయడం జరిగింది వినుకొండ ప్రాంతంలో ముఖ్యంగా బ్రాహ్మణపల్లి రెవిన్యూ గ్రామంలో రి సర్వే పేరుతో ఒకరి భూములు ఒకరికి ఎక్కించడం, భూములు తక్కువగా నమోదు చేయటం లాంటి అక్రమాలు జరుగుతున్నాయి , విఆర్ఓ నాగరాజు లాంటి వాళ్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు, పట్టా భూముల యజమానుల కు రక్షణ కల్పించాలని ప్రభుత్వ భూముల అక్రమాలను అరికట్ట లని, ఆర్డీవో ని కోరడం జరిగింది.ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల ఈ సందర్భంగా ఆర్డీవో ని కోరడం జరిగింది.ఆర్డీవో గారిని కలిసిన వారిలో పిడి ఎం పలనాడు జిల్లా అధ్యక్షులు మస్తాన్వలి, గోదా జాన్ పాల్ జై భీమ్ భారత పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు, వి. కోట నాయక్, భారత బచావో పల్నాడు జిల్లా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో క్రియాశీల కార్యకర్తలపై తప్పుడు కేసులు తీవ్ర సెక్షన్ల క్రింద నమోదు చేస్తూ వారిని ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా నిరోధించటమే లక్ష్యంగా అధికార దుర్వినియోగం జరుగుతోంది అని తెలుగుదేశం పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య ఆరోపించారు. గురువారం ఎన్టీఆర్ భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పోలీసులు ఎలాంటి ప్రాథమిక దర్యాప్తు లేకుండా వారే తీవ్ర నేరం ఆపాదించి ఆ దిశగా కేసులు నమోదు చేయటం జరుగుతుందన్నారు. ఇది ప్రాథమిక హక్కుల నిరోధం.... ప్రజా ప్రాతినిధ్య చట్టం క్రింద విఘాతం. రెవెన్యూ శాఖాధికారులు యిబ్బడి ముబ్బడిగా బైండోవర్ కేసులు నమోదు చేయటం దారుణం...తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు ఆధారంగా రౌడీషీట్ లు తెరవడం రాజ్యాంగ ఉల్లంఘన ఫారమ్ -6 తో ఓటు నమోదు విషయంలో బి ఎల్ ఓ. స్థాయి నుండి పై దాకా అధికార పార్టీకి అనుకూలంగా, ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ఉంటూ సచివాలయ వ్యవస్థను తీవ్ర దుర్వినియోగానికి కారణం అవుతుంది. ఈ విషయాలతో త్వరలో రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలసి పిర్యాదు చేస్తామని ఈ ప్రెస్ నోట్ ద్వారా తెలియ జేశారు. ఈ సమావేశంలో లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు అనుమోలు జయరాం, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# పేదలు గెలిచే వరకు జగనే సీఎంగా ఉండాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని పేదలు గెలిచే వరకు.... వారి జీవితాలు బాగుపడే వరకు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉండటం అవసరమని జిడిసిసి బ్యాంక్ చైర్మన్ ఆర్. సీతారామాంజనేయులు (లాలుపురం రాము) అభిప్రాయం వ్యక్తం చేశారు. గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామ సచివాలయం వద్ద గురువారం 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే...'కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి లాలుపురం రాము ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో గ్రామానికి సుమారు రూ.38 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నవరత్నాలను ప్రవేశపెట్టి విజయవం తంగా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని వివరించారు. పరిపాలన వికేంద్రీకరణ కోసం 26 జిల్లాలను ఏర్పాటు చేశారని చెప్పారు. అలాగే సచివాలయం వాలంటీర్ వ్యవస్థ ద్వారా అనేక సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. సాంఘిక భద్రత లో భాగంగా ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం కోసం పింఛన్లు, ఆర్థిక సాయం అందిస్తున్నారని సూచించారు. గుంటూరు మండలం జడ్పిటిసి సభ్యులు తుమ్మల సుబ్బారావు మాట్లాడుతూ... కులం, మతం, ప్రాంతం, లంచం, వివక్షతకు తావు లేకుండా సీఎం జగన్ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. సామాజిక న్యాయం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సీఎం పెద్దపీట వేస్తున్నారని వివరించారు. మహిళా సాధికారత ద్వారా ప్రతి కుటుంబ సాధికారతకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. మండల ఇన్చార్జి ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు ఆంధ్రుల ప్రగతికి రథచక్రాలు అని సూచించారు. రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, నాడు నేడు, అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, జల యజ్ఞం తదితర పథకాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా సభలో 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే..'పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆదినారాయణరావు, సచివాలయాల కన్వీనర్ వెంకట్, ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి మీనాక్షి, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# గుజ్జనగుళ్ల లో వ్యక్తి దారుణ హత్య

గుంటూరు క్రైం మేజర్ న్యూస్: గుంటూరు నగర పరిధి గుజ్జనగుండ్ల చెందిన మాషాడ ఆదినారాయణ అలియాస్ వాసు (43) దారుణ హత్యకు గురయ్యాడు. సంఘటనపై గురువారం పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇతను ఇంట్లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి హతమార్చారు. విషయం తెలిసిన వెంటనే గుంటూరు శ్రీ కృష్ణ దేవరాయలు నగర్ 2వ లైన్ లో నివాసం ఉంటున్న తల్లి మాషాడ శివ ఆదెమ్మ గుజ్జనగుళ్ళ వెళ్లి కుమారుని మృతదేహాన్ని పరిశీలించి కన్నీటి పర్యంతమైంది. గుర్తుతెలియని వ్యక్తులు తమ కుమారుడిని చంపి ఉంటారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టాభిపురం పోలీసులు తెలిపారు. స్టేషన్ పరిధిలో వరుస హత్యలు జరగటం తో పోలీసులు గురవుతున్నారు. ఇటీవల శ్యామల నగర్ గేటు వద్ద ఓంకార చారి అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఆ హత్య సంఘటన మరువకముందే మరొక హత్య జరగటం గమనార్హం.

# కానిస్టేబుల్ కుటుంబాలకు ఆర్థిక సాయం



గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: ఇటీవల మృతి చెందిన ఇరువురు కానిస్టేబుల్ కుటుంబాలకు అడ్మిన్ ఏ ఎస్ పి సుప్రజ ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం చేశారు గత కొన్ని రోజుల క్రితం ఆర్మర్డ్ రిజర్వ్ ఆఫీసు నందు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కె. మధుసూదన మరియు గుంటూరు కొత్తపేట పోలీసు స్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న మున్నంగి కిషోర్ ఇరువురు ఇటీవల మృతి చెందారు. వారి ఇరువురి కుటుంబ సభ్యులకు ఫ్లాగ్ మరియు విడో ఫండ్ కింద ఒక్కొక్కరికి రూ.75 వేలు చొప్పున చెక్ లను అందజేశారు. ఫ్లాగ్ ఫండ్ రు.50 వేలు, వీడో ఫండ్ రు.25 వేలు అందించారు. ఈ సంద ర్భంగా గుంటూరు అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ మాట్లాడుతూ... చనిపో యిన కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పి...ఏదైనా అవసరం వచ్చినా నేరుగా కలవాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# హవాల్దర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



గుంటూరు, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయిన సి జీఎస్టీ శాఖకు చెందిన హెడ్ హవాల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు కుటుంబానికి సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి వారి సిబ్బంది ఆర్థిక సహాయం అందించారు. గురువారం జీఎస్టీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ నరసింహారెడ్డి చేతుల మీదుగా నగధను వెంకటేశ్వర్లు కుమార్తెకు నాగవర్ధిని కరుణాకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలకు తాము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. చిత్తశుద్ధితో పనిచేసే వెంకటేశ్వర్లు ఉద్యోగ పరంగా పలు అవార్డులు అందుకున్నారన్నా రు. ఆయన మృతి విచారకరమని శాఖా పరంగా రావలసిన అన్ని ప్రయోజనాలతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల స్థాయిలలో నిమిత్తం లేకుండా ఎవరికి ఏ ఆపద వచ్చిన అందరూ సమిష్టిగా సహాయ సహకారాలు అందిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. వెంకటేశులు కుటుంబానికి చెందిన సమస్యలను అడిగి తెలుసుకొని సహకారం అందిస్తామని కమిషనర్ తెలిపారు. తమ కుటుం బానికి అండగా నిలిచిన కమిషనర్ కు వెంకటే శ్వర్లు కుమార్తె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో జీఎస్టీ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రాజు యాదవ్, అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్, సూపర్డేంట్ గాదె శ్రీనివాస్ రెడ్డి, మూర్తి నవీన్, ఈశ్వరరావు, కాకర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాయ మాటలతో దళితులని మోసం చేసిన జగన్ రెడ్డి : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇన్చార్జ్ మొహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 55వ డివిజన్ డొంక రోడ్ లోని ఇమ్మాన్యువల్ పేటలో ప్రతి ఇంటిని తిరుగుతూ ప్రతి ఒక్కరిని కలుసుతూ టిడిపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే పథకాల గురించి స్థానిక టిడిపి నాయకులతో కలిసి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మొహమ్మద్ నసీర్ గారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ఉపాధి కలిపితే చంద్రబాబు గారని తెలుగు ప్రజలు ఖండాలు దాటివెళ్ళారంటే విదేశా ల్లో తెలుగు ప్రజల ఖ్యాతిని చాటరంటే దానికి కారణం విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు గారేనని, దళితులకు మాయ మాటలు చెప్పిన జగన్ రెడ్డి దళితులను మోసం చేసాడని స్థానిక 55 డివిజన్ లో దళిత వాడాలలో పక్క ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తామని అలాగె తెలుగుదేశం పార్టీ వచ్చిన వెంటనే ఇచ్చే సూపర్ సిక్స్ పథకాలు,( మహా శక్తి ) సంవత్సరానికి ఉచితం గా 3 గ్యాస్ సిలెండర్లు & ప్రతి మహిళకి నెలకు 1500 & ఇంట్లో ఉన్న ఎంత మంది చదువుకుంట అంతమందికి 150000, జిల్లాలో ఉచిత బస్ ప్రయాణం, బీసీల రక్షణ చట్టం, పూర్ టూ రిచ్, ప్రతి ఇంటికి మం చినీరు, రైతులకు సంవత్సరానికి 20000, యువగళం వంటి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా చేసి చూపుతామని తెలియజేశారు ప్రజలంద రూ ఈ సైకో పాలన పోవాలని కోరుకుం టున్నారని. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు గారు,గంగులూరి నవీన్, గోళ్ళ ప్రభాకర్, సొపాటి రత్నం, ముప్పవరపు భారతి, దయారత్నం, ఆనంద్,ఉప్పుటూరు వెంక టేష్ గుంటి నరసింహారవు, రాజారావు, గొట్టిపాటి బాబు, పొదిలి రమేష్,లక్ష్మి రాదా దేవి,చెట్టెం సింధు, మౌలాభి, బందెల నవీన్ కాలే దేవదాసు, కుక్కముడి సంతోష్, నరేష్, బండ్లమూడి గిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం బస్సు యాత్ర



పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలు వివరిస్తూ వాటి పరిష్కారానికి ప్రభుత్వాలు వెంట నే చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన కర్నూల్ లో ప్రారంభమైన బస్సు యాత్ర గురువారం సాయం త్రం పెదకాకానికి చేరుకుంది బస్సు యాత్రకు పెదకాకాని సెంటర్లో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ సిపిఎం పార్టీ నాయకులు కార్మికులు పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నవంబర్ 15 వరకు రాష్ట్రంలో ప్రచార బేరి ప్రచార బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఏపీకి ప్రత్యేక హోదా విభజన హామీలు విశాఖ ఉక్కు అమరావతిలోనే రాజధాని కర్నూలు హైకోర్టు విజయవాడ విశాఖ బెంచీలు అందరికీ నాణ్యమైన ఉచిత విద్య వైద్యం మంచినీరు భూమిలేని వ్యవసాయ కూలీలకు కౌలు రైతులకు రెండు ఎకరాల భూమి ప్రతి ఒక్కరికి పక్కా గృహం అసలు పట్టాదారులకు అసైన్డ్ భూములపై హక్కు కలిగించడం కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలుతో పాటు నివాస ప్రాంతాలలోనే ఇండ్లకు పట్టాలు కొత్త కాలనీలకు ఆధునిక సౌకర్యాలు నిరు ద్యోగ భృతి రాష్ట్రంలో ఐటి సినీ పరిశ్రమ అభివృ ద్ధికి చర్యలు అసంఘటితరంగా కార్మికులకు కనీస వేతనం 26,000 సంక్షేమ చట్టం కాంట్రాక్ట్ కార్మి కుల రెగ్యులర్ రేషన్ ప్రభుత్వ ఉద్యోగాలు మహిళ రక్షణ మద్యపాన నిషేధం పోలవరం నిర్వాసితులకు పునరావాసం అందరికీ సంక్షేమం రైతులకు గిట్టుబాటు ధర ప్రతి ఎకరాకు సాగునీరు అందించడం వంటి సమస్యలపై ప్రజలను చైతన్యపరిచి నవంబర్ 15వ తేదీన విజయవాడలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని గఫూర్ పిలుపు ఇచ్చారు కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు శివ నాగరాణి వి కృష్ణయ్య ఉమామహేశ్వరరావు దయా రమాదేవి సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు వై నేతాజీ ఎం శ్రీనివాసరావు బి బాబూరావు యు శివయ్య బి సాంబయ్య రాంబాబు జొన్నల అప్పి రెడ్డి కనకవల్లి యాకోబు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ఈ క్రాప్ బుకింగ్ ను సాధ్యవంత మైన మేరకు త్వరగా పూర్తి చేయాలని ఏ. డి.ఏ తోట శ్రీనివాసరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయం కృషి భవన్ లో గురువారం ఆయన వి ఎ ఎ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు రైతులు సహకరించటం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వారికి సానుకూలంగా నచ్చజెప్పి ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని ఏడీఏ సూచించారు. వచ్చే రబీని దృష్టిలో ఉంచుకొని పనులు వేగవంతం చేయాలని ఏ డి ఏ కోరారు. కార్యక్రమంలో ఏఈఓ హరిప్రసాద్, ఎం పి హెచ్ ఈ ఓ అఖిల్, వీఏఏలు భార్గవి, వైష్ణవి, అమూల్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సందేహాలు ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చు

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు తమ ఓటు పై సందేహాలను కేవలం ఫోన్ కాల్ ద్వారానే తెలుసుకోవచ్చని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఓటర్ హెల్ప్ డెస్క్ ని కమిషనర్ ప్రారంభింతఃఆ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఓటర్లకు తమ ఓటుకు సంబంధించిన ఏ సందేహం ఉన్నా తీర్చడానికి వీలుగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ని ఏర్పాటు చేశామన్నారు. తూర్పు నియోజకవర్గానికి 0863-2345104, పశ్చిమ నియోజకవర్గానికి 2345105 నంబర్లను ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా ఆపరేటర్లను. హెల్ప్ డెస్క్ లో నిర్దేశిత సమయంలో సిబ్బంది ఉండాలని, ఓటర్ల నుండి అందే ఫోన్ కాల్స్ ని పోలింగ్ బూత్ ల వారిగా సమగ్ర వివరాలతో రిజిస్టర్ లో నమోదు చేయాలని మేనేజర్ ని ఆదేశించారు.సమావేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, బయాలజిస్ట్ మధుసూధన్, మేనేజర్ శివన్నారాయణ, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## పరాశక్తి సిమెంట్ ఇండస్ట్రీ విస్తరణ కోసం అభిప్రాయ సేకరణ



రెంటచింతల మేజర్‌న్యూస్: పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధ్వర్యంలో జరిగింది. పరాశక్తి సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కు సంబంధించిన సిమెంట్ ప్లాంట్ విస్తీర్ణం ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. నారాయణ అధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కార్యక్రమాన్ని పరాశక్తి సిమెంట్ ఇండస్ట్రీస్, ప్రజల మధ్య మాట్లాడి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ప్రజలు పరాశక్తి సిమెంట్ కంపెనీ కి భూములు ఇచ్చేందుకు అంగీకరిస్తూ గ్రామంలో రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి సమస్యలను పరిష్కరించిన నేపధ్యంలో భూములు ఇవ్వడానికి అంగీకారం తెలిపినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నారాయణ సంబంధిత శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఫైర్ వర్క్స్ గౌడౌన్ లో తనిఖీలు నిర్వహించిన సిఐ

### వ్యాపార లైసెన్సు, ఫైర్ లైసెన్సు, ఫైర్ పరికరాలు పరిశీలన క్రాకర్స్ అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఫిర్యాదులు



వినుకొండ మేజర్‌న్యూస్: మండలంలోని బ్రాహ్మణపల్లి సమిపంలో ఉన్న వినాయక క్రాకర్స్ గౌడౌన్ ను సిఐ సాంబశివరావు సిబ్బంది తో కలసి పరిశీలించారు. వ్యాపారానికి సంబంధించిన అనుమతి పత్రాలను, ఫైర్ లైసెన్సు, నిల్వ సామర్థ్యంను పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలను పనిచేస్తున్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకుని వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ సాంబశివరావు మీడియా తో మాట్లాడుతూ క్రాకర్స్ అమ్ము కోవలనుకునే వారికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాత్కాలిక లైసెన్సులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారులు అందరూ జూనియర్ కళాశాల మైదానంలో అమ్ముకునే విధంగా అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కొందరు వ్యాపారులు స్టాండర్డ్ కాని దీపావళి మందులను అధిక ధరలకు అమ్ముతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. వ్యాపారులు అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలతో ఏవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యాపారం నిర్వహించుకోవాలని సూచించిన ఆయన గౌడౌ న్ లో ఏటువంటి ఇబ్బంది లేదని తెలిపారు.

## గ్రామ సచివాలయం పరిధిలో సంక్షేమ కార్యక్రమాలు

నకరికల్లు, మేజర్‌న్యూస్:దేచవరం గ్రామంలో సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డు కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దేచవరం గ్రామ సచివాలయం పరిధిలో సంక్షేమ కార్యక్రమాలు డిబిటి ద్వారా 20 కోట్ల 54 లక్షలు నాన్ డీబీటీ ద్వారా ఏడు కోట్ల 20 లక్షలు , అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆరు కోట్ల 62 లక్షలు, మొత్తం గ్రామ సంక్షేమం అభివృద్ధి పనులు 34 కోట్ల 37 లక్షల లబ్ధి పొంది ఉన్నారని కార్యక్రమం ద్వారా వైఎస్ఆర్సిపి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి సభ్యులు భవనం రాఘవ రెడ్డి, వైఎస్ఎంపీపీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, EOPR &RD గిరిధర్, పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గ్రామనాయకులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుంది:న్యాయమూర్తి



మాచవరం మేజర్ న్యూస్ ౹ అక్టోబర్ 9 ౹ మండలంలోని తురకపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం పి దుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మురళీ గంగాధరరావు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మురళి గంగాధర్‌రావు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందనీ అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. విద్యను అభ్యసించడం ద్వారా న్యాయం, చట్టాలపై అవగాహన వస్తుందనీ, తద్వారా ప్రజలు తమకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా పొందేందుకు తోడ్పడుతుందన్నారు. మనదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తారీకు జాతీయ న్యాయ సేవ దినోత్సవం జరుపుకోవడం జరుగుతున్నారు. దీనిలో భాగంగా నేడు పిడుగురాళ్ల కోర్టు పరిధిలో న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బడుగు, బలహీన, నిరక్షరాస్యులకు చట్టాలు, న్యాయస్థానాల్లో కేసులు తదితర అంశాలు గురించి అవగాహన లేకపోవడంతో వారు చట్టపరంగా పొందవలసిన న్యాయాన్ని అందించేందుకు మండల న్యాయసేవాధికార సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కేసులకు సంబంధించి దేశంలో నూతనంగా తీసుకువచ్చిన విధానమే లోక్ అదాలత్ అన్నారు. దేశంలో ఈ విధానం తీసుకువచ్చిన తర్వాత కోర్టులలో కుప్పలుగా పేరుకుపోయిన పెండింగ్ కేసులలో కొంతమేర పరిష్కరించగలిగింద న్నారు. రాజీమార్గమే రాజమార్గమని కక్షిదారులు తమ కేసులను వీలైనంతవరకు లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని కోరారు. సాధారణంగా కోర్టులో వేసిన కేసులకు తీర్పు అనంతరం కక్షిదారులకు అభ్యంతరాలు ఉంటే హైకోర్టులో అపీలు చేసుకొనే అవకాశం ఉంటుందని, లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించబడిన కేసులపై మరో మారు కేసులకు పోయే అవకాశం ఉండదన్నారు. డిసెంబరు 9వ తారీఖున జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉంటుందని కోర్టులో కేసులు ఉండి రాజి పడదలచిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రకళ, రామకృష్ణ, గ్రామ సర్పంచి, కోర్టు సిబ్బంది, గ్రామ ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మళ్లీ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే ప్రచార ఆర్భాటం మొదలు పెట్టిన వైకాపా సీఎం జగన్ అసలు ఏ మొహం పెట్టుకుని ప్రజల ముందుకు వెళ్తారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. ఏపీని రాజధాని లేని రాష్ట్రం చేసినందుకా? 45ఏళ్లకే పింఛను ఇస్తా అని మాట తప్పినందుకా? మద్యనిషేధాన్ని పక్కనపెట్టి పేదల ప్రాణాలు తీస్తున్నందుకా? పరిశ్రమలు, పెట్టుబడులను వెళ్లగొట్టిఉపాధిలేకుండా చేసినందుకా? ప్రత్యేకహోదా, విభజనహామీల్ని గాలికి వదిలి పెట్టినందుకా? పోలవరం ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పలేని దుస్థితి తెచ్చినందుకా? ఇసుక, మద్యం దోపిడీల్లో కొత్త రికార్డులు సృష్టిస్తున్నందుకా? ఎందుకు జగనే మళ్లీ రావాలో వైకాపా బ్యాచ్ గానీ, వాళ్ల తాడేపల్లి బాస్ కానీ ప్రజలకు వివరించగలరా అంటూ "వై ఏపీ నీడ్స్ జగన్" ప్రచారంపై తీవ్రస్థాయిలో ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. చిలకలూరిపేట 11వ వార్డులో గురువారం బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం సందర్భంగా జగన్ ప్రభుత్వ వైఫల్యాలు, నిర్వాకాలను ఒక్కొక్కటిగా ఆయన ఎండగట్టారు. ముందుగా చర్చిలో ప్రార్ధనలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి తెదేపా మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. తర్వాత ప్రజావేదిక, రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ బిల్లుల బాదుడుపైనా ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ తన నాలుగున్నరేళ్ల పాలనలో 8సార్లు కరెంటు బిల్లులు పెంచారని, శ్లాబుల్లో మార్పులు చేసి కరెంటు బిల్లులను సామాన్యులు భరించలేని స్థాయికి చేర్చారు అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి పేదలపై ఏమాత్రం దయ ఉన్నా పెంచిన విద్యుత్ ఛార్జీలు తక్షణం తగ్గించాలి, నాలుగున్నరేళ్లలో పెంచిన, వసూలు చేసిన విద్యుత్ ఛార్జీలు, డిస్కమ్‌ల వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఉన్న ఛార్జీలు చాలవన్నట్లు మరోసారి ట్రూఅప్ ఛార్జీలు పెంచుతారట అని మండిపడ్డారు.

## 99 శాతం హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

### మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు




పిడుగురాళ్ళ టౌన్, మేజర్ న్యూస్ అక్టోబర్ 9 ౹ ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు.

పిడుగురాళ్ల పట్టణంలోనీ 13వ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంను గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా 13 సచివాలయంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు చేతుల మీదుగా డిస్ప్లే బోర్డును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి అని, ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు , సచివాలయం ఇంచార్జ్ రాష్ట్ర బీసీ నాయకులు కుందుర్తి గురవాచారి, మున్సిపాలిటీ జెసిఎస్ ఇంచార్జ్ జూలకంటి శ్రీనివాస రావు, కౌన్సిలర్ అన్నెం బంగారు రెడ్డి పార్టీ కన్వీనర్స్, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి కళాశాలలో జాతీయ న్యాయ సేవా దినోత్సవం




మాచర్ల టౌన్ మేజర్‌న్యూస్: చట్టం, న్యాయవ్యవస్థల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సీనియర్ న్యాయవాదులు కేశం శ్రీనివాసరావు, షేక్ గౌస్ బాషా అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు హక్కుల పట్ల అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ సేవాధికార చట్టంను ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వార్షికాదాయం మూడు లక్షల లోపు ఉన్నవారికి న్యాయ వ్యవస్థ అందించే ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాహనాలను నడిపేటప్పుడు తగిన సూచనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెట్టు గోవిందరెడ్డి, న్యాయవాదులు గంగుల శ్రీనివాసరావు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన 104 సిబ్బంది



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని 104 సిబ్బంది గురువారం పార్టీ కార్యాలయంలో కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. సమస్యను తప్పకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 104 సిబ్బందికి తగిన న్యాయం చేకూరేల చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో షేక్ సుభాని, షేక్. ఏడుకొండలు, చౌడ నారాయణ. బొబ్బ నర్సిరెడ్డి, ఆదెపు ఎలీషా, షేక్ జిలాని, జొన్నలగడ్డ అంబయ్య, ఏసుదానం, జ్యోతిరాజు తదితర 104 సిబ్బంది ఉన్నారు.